# బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం
BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com
హైదరాబాద్ శుక్రవారం, 17 ఏప్రిల్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## ఢిల్లీ ఎయిర్‌పోర్టులో తప్పిన ప్రమాదం



## తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే



- బేషరతుగా ఆయన క్షమాపణలు చెప్పాలి
- మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్

**హైదరాబాద్,ఏప్రిల్16 :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పార్లమెంట్ వేదికగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్య వెంటనే బహి రంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల పోరాటం, వేలాది మంది యువతీ యువకుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణను, రక్తపాతంతో కూడిన దేశ విభజనతో పోల్చడం అమరవీరుల త్యాగాలను అవమానించడమేనని మండిపడ్డారు. ఇవాళ బీఆర్ఎస్ ఎంపీలే గనుక సభలో ఉండి ఉంటే తేజస్వి సూర్య సంగతి తేల్చిపారేసే వారని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ రాజ్యాంగబద్ధంగా జరిగిందని గుర్తుచేసిన హరీశ్ రావు.. ఈ రాష్ట్రం నేడు దేశానికే ఆదర్శంగా నిలవడాన్ని బీజేపీ

మిగతా 2లో..

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం



- ఇందులో ఎలాంటి రాజకీయం లేదు
- 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు
- వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత
- చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం
- ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు
- ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది
- దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తేవద్దు
- డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు
- మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం

**న్యూఢిల్లీ,ఏప్రిల్16 :** మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్ సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు

మిగతా 2లో..

# చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం



- లోక్‌సభలో మహిళాబిల్లు, డీలిమిటేషన్ బిల్లులు
- డివిజన్ కోరిన విపక్ష సభ్యులు..స్పీకర్ అంగీకరాం
- సభ ఆమోదంతో బిల్లులు ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి

**న్యూఢిల్లీ,ఏప్రిల్16 :** దేశంలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు గురువారం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమైంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత.. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంమంత్రి అమిత్ షా వీటిని ప్రతిపాదించారు. అనంతరం వీటిని సభలో ప్రవేశపెట్టేందుకు చర్చ చేపట్టారు. ఈ బిల్లులను వ్యతిరేకించిన విపక్షాలు.. డివిజన్ ఓటింగ్‌కు పట్టుబట్టాయి. అందుకు స్పీకర్ ఓం బిర్లా సమ్మతించారు. డివిజన్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లును ప్రవేశపెట్టేందుకు మద్దతుగా 251 ఓట్లు పోలయ్యాయి. 185 మంది దీనికి వ్యతిరేకంగా ఓటేశారు. మెజార్టీ సాధించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కేంద్రం ఈ మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసే బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే బిల్లులను ఒకేసారి పరిశీలించి, ఆమోదించేలా లోక్‌సభ నిబంధన 66లోని ప్రొవైజోను సస్పెండు చేసి అనుమతించాలని కోరుతూ కేంద్ర మంత్రి మేఘ్‌వాల్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ బిల్లులు రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్నందున అనుమతించాలని అందులో కోరారు. ఈ బిల్లులపై చర్చకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వీటిపై ఓటింగ్ నిర్వహించ నున్నట్లు సభాపతి తెలిపారు. ఈ మూడింటిలో లోక్‌సభ సీట్లను 550 నుంచి గరిష్ఠంగా 850కి పెంచడంతో పాటు 2011 జనాభా లెక్కల ప్రకారమే దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, లోక్‌సభ- అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన మరో బిల్లు ఉన్నాయి. వీటిని కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ప్రవేశపెట్టారు. ఇక, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల

మిగతా 2లో..

## మహిళా బిల్లుతో ఏ రాష్ట్రానికి నష్టం లేదు



- ఈ బిల్లుతో మహిళలకు లోక్‌సభలో 272 సీట్లు
- బిల్లుపై చర్చలో కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్

**న్యూఢిల్లీ,ఏప్రిల్16 :** మహిళా రిజర్వేషన్ల అమలుతో ఏ రాష్ట్రానికి గానీ, పురుషులకు గానీ ఎలాంటి నష్టం జరగదని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ స్పష్టం చేశారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల కు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియో జకవర్గాలను పెంచేందుకు, పునర్విభ జించేందుకు వీలుగా కేంద్రం 3 కీలక బిల్లులను లోక్ సభలో ప్రవేశపెట్టింది. అనంతరం వీటిపై చర్చ ప్రారంభించగా.. కేంద్ర మంత్రి మేఘ్‌వాల్ ప్రసంగించారు. ఈ బిల్లులతో లోక్ సభలో మహిళలకు 272 సీట్లు లభిస్తాయని అన్నారు. పార్లమెంట్ చరిత్రలో ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు. మహిళా రిజర్వేషన్లను అమలుచేయాల్సిన సమయం వచ్చింది. కొన్ని బిల్లులను భావి తరాలు మరువలేవు. ఆర్టికల్ 368 ద్వారా ప్రజాహిత నిర్ణయాలను తీసుకునేందుకు పార్లమెంట్‌కు రాజ్యాంగం శక్తినిచ్చింది. ఈ క్రమంలోనే మూడు కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టాం. లోక్‌సభ స్థానాలను 50 శాతానికి పెంచేందుకు వీటిని తీసుకొచ్చాం. ఈ బిల్లులతో మహిళల ప్రాతినిధ్యం పెరుగు తుంది. లోక్‌సభ స్థానాలు 815కు పెరగడంతో మహిళలకు 272 సీట్లు లభిస్తాయి. దీనివల్ల ఎవరికీ నష్టం ఉండదు. ఈ మహిళల కోటాలో ఎస్సీ, ఎస్టీలకు ఉపకోటా కూడా లభిస్తుందని కేంద్ర మంత్రి వివరించారు. అనంతరం ఈ బిల్లులను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ మాట్లాడారు. మహిళల రిజర్వేషన్లకు సంబంధించి మూడేళ్ల క్రితం ఇవే చర్చలు జరిగాయి. వాటినే కేంద్రం మళ్లీ చెబుతోంది. 2023 కంటే ముందు ఐదుసార్లు మహిళలకు

మిగతా 2లో..

## పక్కా ప్లాన్ ప్రకారమే సమావేశాలు



- లోక్‌సభ సీట్లు పెంచడంపైనే మీ దృష్టి
- మహిళా రిజర్వేషన్లను ఎవ్వరూ వ్యతిరేకించడం లేదు
- చాణుక్యుడు బతికుంటే మీ కుయుక్తికి ఆశ్చర్య పోయేవాడు
- లోక్‌సభలో ప్రియాంక సెటైర్లు... అమిత్‌షా నవ్వులు

మిగతా 2లో..

## మరోమారు బిజెపి తెలంగాణ వ్యతిరేకత



- ప్రధాని మోడీ మొదలు తేజస్వీ వరకు అందరిదీ అదేతీరు
- మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్16 :** పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకార పూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పదే పదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమర వీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని మండిపడ్డారు. స్వయంగా ప్రధానమంత్రి

మిగతా 2లో..

## ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచిపెట్టే బిల్లు



- మహిళా బిల్లుపై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ అక్కసు

**న్యూఢిల్లీ,ఏప్రిల్16 :** పార్లమెంట్ సమావేశాల్లో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గ పునర్విభజన బిల్లుపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ చర్చను ప్రారంభించారు. అయితే.. మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వ్యతిరేకించారు. మహిళా బిల్లుకు నిరసనగా సాహిర్ లుధియాన్వి రాసిన ఓ కవితను లోక్‌సభా ముఖంగా చదివి వ్యతిరేకించారు. ఈ బిల్లు సమాఖ్య వాద ఉల్లంఘన కిందకు వస్తుందని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొంటూ.. దీనిని సభలో ప్రవేశపెట్టడాన్ని తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని అన్నారు.

మిగతా 2లో..

## తెలంగాణ అంటే అంత చులకనా తేజస్వీ



- వెంటనే క్షమాపణలు చెప్పాల్సిందే
- దీనిపై బిజెపి ఎంపిలు నోరు మెదపరా
- జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపాటు

**హైదరాబాద్, ఏప్రిల్ 16:** తెలంగాణ ఉద్యమాన్ని ఇండియా-పాకిస్థాన్ విభజనతో పోల్చడంపై జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. మిస్టర్ తేజస్వీ సూర్య.. తెలంగాణ ప్రజల 6 దశాబ్దాల ఆకాంక్ష అంటే నీకు అంత చులకనా? ఎంత ధైర్యం ఉంటే ఇక్కడి పోరాటాన్ని అంతలా కించపరుస్తావు? అంటూ నిప్పులు చెరిగారు. ఆరు దశాబ్దాల వివక్షకు వ్యతిరేకంగా, ఆత్మగౌరవం కోసం చేసిన ఈ మహోద్యమాన్ని

మిగతా 2లో..


## చెల్పూర్ కేటీపీపీలో అగ్నిప్రమాదం



**జయశంకర్ భూపాల పల్లి, ఏప్రిల్16:** చెల్పూర్ కేటీపీపీ లో అగ్ని ప్రమాదంచోటు చేసుకుంది. ప్లాంట్ ఆవరణలో నిల్వ ఉం చిన రిజెక్ట్ కోల్ నిల్వ ల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఎండ తీవ్రత కారణం గా బొగ్గు నిల్వల్లో వేడి పెరిగి ఈ మంటలు అంటుకు న్నట్లు ప్రాథమికంగా భావిస్తు న్నారు. ఈ ఘటనతో కిలోమీటర్ల మేరకు నల్లని పొగ వ్యాపించింది, దీంతో పరి సర ప్రాం తాల ప్రజల్లో భయాందోళన నెలకొంది. సమా చారం అం దుకున్న వెంటనే ఎలాంట్ అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురా వడానికి చర్య లు చేపట్టారు. పరిస్థితిని కంట్రోల్ లోకి తెచ్చేందుకు అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారు. ఈ ఘటన కారణంగా విద్యుత్ ఉత్పత్తికి ఎలాంటి అంతరాయం కలగకు ండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లుఅధికారులు తెలిపారు.

మిగతా 2లో..

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి



- ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామి
- ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మేడిన్ తెలంగాణ' మార్క్
- అమెరికా పెట్టుబడిదారులకు తెలయ చేయండి
- అమెరికన్ నేషనల్ వార్ కాలేజీ బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఏప్రిల్16 :** తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో గురువారం మంత్రి సమావేశమయ్యారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరిం చారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది.

మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం

పునర్విభజనకు అవకాశం కల్పించే ఇంకో బిల్లును హోంమంత్రి అమిత్ షా సభ ముందు ఉంచారు. వీటిపై లోక్‌సభలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. ప్రధాని మోదీ ఈ సాయంత్రం లోక్‌సభలో ప్రసంగిస్తారు. ఇందులో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు. మిగతా రెండూ చట్టపరమైన బిల్లులు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ కావాలి. మిగతా రెండింటికీ సాధారణ మెజారిటీ సరిపోతుంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 540 మంది సభ్యుల్లో 2/3వ వంతు మెజారిటీతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 360 మంది సభ్యుల మద్దతు అవసరం. అధికారిక ఎన్డీయే కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. బిల్లు ఆమోదానికి మరో 68 మంది మద్దతు అవసరం. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని చెబుతున్న ఇండియా కూటమి ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని చెప్పడంతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదంపై ఉత్కంఠ నెలకొంది.

## తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే

జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ఏర్పాటు భారత్-పాక్ విభజన వంటిదే అయితే, ఆనాడు పార్లమెంట్‌లో బీజేపీ ఈ బిల్లుకు ఎందుకు మద్దతు ఇచ్చిందని ప్రశ్నించారు. గతంలో ప్రధాని మోదీ కూడా రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఇప్పుడు తేజస్వి సూర్య అదేబాటలో నడుస్తూ విషం చిమ్ముతున్నారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల మౌనాన్ని హరీశ్ రావు తీవ్రంగా తప్పుబట్టారు. తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచి, ఢిల్లీ పెద్దల ముందు రాష్ట్ర గౌరవాన్ని తాకట్టు పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవంపై దాడిచేసే శక్తులను ఇక్కడి ప్రజలు ఎన్నడూ క్షమించరని, త్యాగాల చరిత్రను అగౌరవపరిస్తే సహించే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు.

## బిల్లుతో ఏ రాష్ట్రానికి నష్టం లేదు

సంబంధించిన చట్టాలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ మహిళల రిజర్వేషన్లకు అనుకూలంగా ఉంది. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందిన నాటినుంచే వాటిని అమలుచేయాలి. మహిళా రిజర్వేషన్లను లోక్‌సభ స్థానాల పెంపునకు ముడిపెట్టవద్దు. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేస్తామని గతంలో హోం మంత్రి చెప్పారు. మహిళా రిజర్వేషన్లను మరింత ఆలస్యం చేయాలని కేంద్రం చూస్తోందని కాంగ్రెస్ ఎంపీ విమర్శించారు.

## ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచిపెట్టే బిల్లు

ఈ చర్య మహిళా రిజర్వేషన్‌కు సంబంధించినది కాదని, ఇది ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచివేసే చర్య అని ఆయన అభిప్రాయపడ్డారు. జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలకు ఈ బిల్లు మరింత అధికారాన్ని ఇస్తుందని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అరికడుతుందని ఒవైసీ వాదించారు.

## మరోమారు బిజెపి తెలంగాణ వ్యతిరేకత

మోదీ నుంచి మొదలుకొని ఈరోజు పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటుకుంటున్నారన్నారు. తెలంగాణ ఏర్పాటు పైన విషం కక్కుతూ బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడింది కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం, వేలాది మంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని గుర్తు చేశారు. అస్తిత్వం కోసం ప్రజలు చేసిన ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదకర సంఘటనలతో పోల్చడం ద్వారా బీజేపీ తన కుసంస్కారాన్ని బయటపెట్టు కుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు. పార్లమెంటు సాక్షిగా తోటి ఎంపీ తెలంగాణపై విషం చిమ్ముతున్నా, అక్కడే ఉన్న ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం అత్యంత సిగ్గుచేటని కేటీఆర్ దుయ్యబట్టారు. కనీసం తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎంపీలు సైతం బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను ఖండించకుండా మౌనంగా ఉండడం దారుణం అన్నారు. తమ కళ్ల ముందే తెలంగాణను అవమానిస్తున్నా అడ్డుకోలేకపోయిన వీరు, ప్రజలకు ఏ ముఖం పెట్టుకుని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తున్న ఎంపీల వైఖరిని తెలంగాణ సమాజం గమనిస్తోందన్నారు. తెలంగాణను కించపరిచిన తేజస్వి సూర్య తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు బీజేపీ పార్టీ కూడా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని , లేకుంటే తేజస్వి సూర్య వ్యాఖ్యలే బీజేపీ అధికారిక విధానంగా భావించాల్సి వస్తుందన్నారు.

## తెలంగాణ అంటే అంత చులకనా

తక్కువ చేసి మాట్లాడటం అజ్ఞానానికి పరాకాష్ట అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను కూడా తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలతో అవమానించారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదని, తెలంగాణ అస్తిత్వంపై జరిగిన దాడి అని ఆమె అన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా ఎవరు మాట్లాడినా సరే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలపై కవిత తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ సమాజాన్ని అవమానించేలా మీ పార్టీ ఎంపీ మాట్లాడుతుంటే.. మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఈ వ్యాఖ్యలను మీరు సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. వెంటనే తేజస్వీ సూర్యతో క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడే సత్తా లేకపోతే, ఎంపీలుగా కొనసాగే అర్హత మీకు లేదని, వెంటనే పదవులకు రాజీనామా చేయాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం కేంద్ర ప్రభుత్వ పెద్ద కుట్ర అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహిళల భుజాలపై తుపాకీ పెట్టి, డీలిమిటేషన్ బిల్లును కాల్చే ప్రయత్నం కేంద్రం చేస్తోందని ఆమె విమర్శించారు. డీలిమిటేషన్ బిల్లుపై ఢిల్లీ వేదికగా కవిత మాట్లాడుతూ.. 'మహిళ బిల్లుకు డీలిమిటేషన్ బిల్లును లింక్ చేయటం పెద్ద కుట్ర. మహిళల భుజాలపై తుపాకీ పెట్టి డీలిమిటేషన్ బిల్లును కాల్చే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణకు రాజకీయ ప్రాధాన్యం తగ్గిస్తే ఊరుకునేది లేదు. ఒకవేళ డీలిమిటేషన్ పేరుతో తెలంగాణ సీట్ల సంఖ్యను తగ్గిస్తే, రాష్ట్ర ప్రయోజనాల కోసం మరో ఉద్యమం తప్పదు. మహిళా రిజర్వేషన్లలో కచ్చితంగా బీసీ సబ్ కోటా ఉండాలి. అప్పుడే వెనుకబడిన వర్గాల మహిళలకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం దక్కుతుంది' అని అన్నారు.

# 2024లోనే ఎందుకు అమలు చేయలేదు

- కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ అభ్యంతరం
- కులగణన లేకుండా చేపట్టడంలో తొందరెందుకున్న అఖిలేశ్
- విపక్షాల అభ్యంతరాలను తోసిపుచ్చిన అమిత్ షా



న్యూఢిల్లీ,ఏప్రిల్16 : చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటే షన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లు లను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఈ సందర్భంగా విపక్షాలు తమ అభ్యంతరాలను లేవనెత్తగా.. వాటిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. 2024లో మహిళా రిజర్వే న్లను ఎందుకు అమలు చేయలేదని లోక్‌సభలో బిల్లులు ప్రవేశపెట్టడానికి ముందు జరిగిన చర్చ సందర్భంగా కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. 2023లోనే ఆ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చామన్నారు. రాజ్యాంగాన్ని ప్రభుత్వం హైజాక్ చేస్తోందన్నారు. దీనిపై అమిత్‌షా స్పందిస్తూ.. బిల్లు ప్రవేశపెట్టకుండానే ఎలా ప్రశ్నిస్తారని అసహనం వ్యక్తంచేశారు. బిల్లు సభలో ప్రవేశపెట్టిన తర్వాత సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పవచ్చన్నారు. ప్రజల్లో ఆందోళన కలిగించేలా విపక్షాల వ్యాఖ్యలు ఉన్నాయని, జనగణన ఎందుకు చేపట్టలేదని అఖిలేశ్ ప్రశ్నిస్తున్నారు. ఆ పక్రియ ఇప్పటికే మొదలైందన్న విషయం గుర్తించాలి. ప్రస్తుతం ఇళ్ల గణన జరుగుతోంది. ఇళ్లకు ఎలాంటి జాతి ఉండదు. సమాజ్‌వాదీ పార్టీ ఇళ్లకు కూడా జాతిని ఆపాదిస్తోంది. వ్యక్తుల జనగణన జరిగిన సమయంలోనే జాతి ప్రస్తావన ఉంటుందని కేంద్ర మంత్రి కౌంటర్ ఇచ్చారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును సమాజ్‌వాదీ, ఎంఐఎం పార్టీలు వ్యతిరేకించాయి. దక్షిణాది ప్రాంతాలకు ప్రాతినిధ్యం లేకుండా ఈ బిల్లు చేస్తుంద న్నారు. ఈ సవరణలు రాజ్యాంగ విరుద్ధమని, అవి శాండ్‌విచ్ బిల్లులని డీఎంకే ఆరోపించిం ది.మహిళా రిజర్వేషన్, రాజ్యాంగ సవరణ బిల్లులపై లోక్‌సభలో సమాజ్‌వాదీ పార్టీ అధ్య క్షుడు అఖిలేశ్ యాదవ్, హోం మంత్రి అమిత్ షాల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. ఈ పక్రి యను జనగణనతో ప్రారంభించాలని అఖిలేశ్ యాదవ్ తొలుత సూచించారు. కులగణనను కేంద్రం పట్టించుకోవట్లేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌పై కేంద్రం దూకుడులో అర్థం ఏమిటని ప్రశ్నించారు. 'మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్రం ఎందుకు అంత తొందర ప్రదర్శిస్తోంది. మొదటగా జనగణనతో ఈ పక్రియను స్టార్ట్ చేయాలి' అని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్‌కు తన పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. కానీ డీలిమిటేషన్ ద్వారా రిజర్వేషన్ అమలును వ్యతిరేకిస్తున్నామని అన్నారు.ఈ వాదనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఘాటుగా స్పందించారు. 'దేశంలో ప్రస్తుతం జనగణన ప్రారంభ మైంది. ఆ తరువాత కుల ఆధారిత సెన్సెస్ కూడా ఉంటుంది. ప్రస్తుతం గృహ గణన జరుగుతోంది. ఇళ్లు కులాల వారీగా ఉండవు. కుదిరితే ఇళ్లకు కూడా సమాజ్‌వాదీ పార్టీ కులాన్ని జోడిస్తుంది. కులగణనతో పాటు జనగణన జరుగుతుందని నేను సభకు హామీ ఇస్తున్నాను' అని హోం మంత్రి అమిత్ షా అన్నారు.

# తెలంగాణలో తప్పులతడకగా బిసి గణన

- మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపణ



హైదరాబాద్, ఏప్రిల్ 16: తెలంగాణలో నిర్వహించిన కుల గణన గణాంకాలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. బీసీల అసలు జనాభాను ఉద్దేశపూర్వకంగా తగ్గించి చూపిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 61 శాతం వరకు ఉన్న బీసీ జనాభాను తక్కువగా చూపిస్తూ వాస్తవాలను వక్రీకరించారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ను ఇప్పటి వరకు అమలు చేయలేదని, కులాల వారీగా ఇచ్చిన హామీలు కూడా నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. బీసీలకు తగిన రిజర్వేషన్లు, నామినేటెడ్ పోస్టులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన అన్నారు. కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా కేవలం పదవులు ఇస్తున్నామంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీ కుటుంబాల వివరాలు సరిగ్గా సేకరించలేదనే కారణంతోనే తెలంగాణలో కుల గణన వివరాలు బయటపెట్టారని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ గణాంకాలు వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించడం లేదని స్పష్టం చేశారు. బీసీలకు న్యాయం జరగాలంటే ముందుగా కామారెడ్డి డిక్లరేషన్‌ను పూర్తిగా అమలు చేయాల్సిందేనని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి బీసీలకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. చట్టసభల్లో బీసీలకు తగిన రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని, బీసీలు చట్టసభల్లో ప్రాతినిధ్యం పొందినప్పుడే వారికి న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.రాష్ట్రంలో 56 శాతం పైగా ఉన్న బీసీ జనాభాకు తగిన రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలుఅమలు చేయాలని ఆయన కోరారు.

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

ఉపయోపడుతుం దన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు.మహిళా రిజర్వేషన్ పక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రాక్రి అన్యాయం జరగదు అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్ అవసరం లేదని మోదీ అన్నారు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవరైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా చూడాలన్నారు. ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నారు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ధి ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పు డు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారా లన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ఆమోదిం చడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయా ధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచా యతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటు న్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయనివ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే అంటూ.. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. 'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవా దాలు తెలుపుతూ శుక్రవారం ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు. ఈ బిల్లులతో దేశానికి సరికొత్త దశ, దిశను ఇస్తున్నాం. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ అవుతుంది. దేశ రాజకీయాల్లో, వికసిత్ భారత్ సాధనలో మహిళల పాత్ర కీలకం. మహిళలకు అవకాశమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. రాజకీయాల్లో తమ శక్తిని చాటేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశమిస్తేనే కదా.. వారి సామర్థ్యం తెలుస్తుంది. రాజకీయాల్లో సామర్థ్యం, అనుభవం ఉన్న మహిళలు పుష్కలంగా ఉన్నారు. దేశ ప్రగతిలో మహిళలకూ భాగస్వామ్యం కల్పించాల్సిందే. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు.. మహిళలకు మనం ఇస్తున్న కానుక కాదు. అది వారి హక్కు అని మోదీ వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల్లో వీటిని అమలు చేద్దామని మేం ప్రయత్నించినా సాధ్యం కాలేదు. 2029 ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు ఇవ్వకపోతే మహిళలకు అన్యాయం చేసినట్లేనని అన్నారు. బిల్లును తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ మాట్లాడుతున్నారు. అలాంటి వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం, ఉత్తరాది, దక్షిణాది అనే భేదభావం మాకు లేదు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాం అని మోదీ స్పష్టం చేశారు.

## పెట్టుబడులు పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం.ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, ఏరోస్పేస్ కాంపోనెంట్స్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ టెక్నాలజీ, ఏఐ ఇన్ డిఫెన్స్, శాటిలైట్స్ సిస్టమ్స్ అండ్ అడ్వాన్స్డ్ కమ్యూనికేషన్స్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఇక్కడి అనుకూలతలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. రాకెట్ల తయారీ నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడిభాగాల నుంచి శాటిలైట్ల వరకు... అన్నింటిలోనూ 'మేడిన్ తెలంగాణ' మార్క్ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ఈ రంగంలో తెలంగాణ ఏటా 30 శాతానికి పైగా వృద్ధిని రేటును నమోదు చేస్తోందన్నారు. అలాగే... 2024-26 మధ్య కాలంలో ఎగుమతుల్లో 103 శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్(సీఏజీఆర్) నమోదయ్యిందన్నారు. లాక్హీడ్ మార్టిన్, బోయింగ్, సాఫ్రాన్, ఎయిర్ బస్, దస్సాల్ట్ ఏవియేషన్ తదితర ప్రపంచ దిగ్గజ ఏరోస్పేస్ కంపెనీలతో డీఆర్డీవో, భెల్, మిధాని, బీడీఎల్,ఆర్‌సీఐ,హాల్ తదితర కేంద్ర రంగ ప్రభుత్వసంస్థలుఇక్కడ కార్యకలాపాలు నిర్వ హిస్తున్నాయన్నారు.ఇవీకాకుండా...ప్రిసిషన్ ఇంజనీరింగ్, డ్రోన్లు, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 1,500 కంటే ఎక్కువ ఎంఎస్ ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్'ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు.నాన్షియల్ టైమ్స్ ఎఫ్ డీఏ ర్యాంకింగ్స్ ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత' కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

## తేజస్వి మాటలను భూతద్దంలో పెట్టీ చూడొద్దు



- బిఆర్ఎస్ నేతలకు బిజెపి నేత చురకలు

హైదరాబాద్,ఏప్రిల్16 : బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలపై తెలం గాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు స్పందించారు. సూర్య వ్యాఖ్యలపై అర్థంపర్థం లేకుండా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని అన్నారు. కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్టు బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని రామచంద్ర రావు మండిపడ్డారు. ఎంపీ సూర్య మాట్లాడిన దాంట్లో అంతరార్థం వేరని, బీఆర్ఎస్ అనవసర రాద్ధాంతం చేస్తుందని అన్నారు. 'తేజస్వి మాటలను భూతద్దంలో పెట్టీ చూడొద్దు. ఆయన తెలంగాణను పాకిస్థాన్‌తో పోల్చలేదు. జేఏసీలో బీజేపీ భాగంగా ఉంది. బీజేపీ లేకుంటే తెలంగాణ వచ్చేదా. తెలంగాణ ఏర్పాటుపై లోక్‌సభలో జరిగిన చర్చ సమయంలో బీఆర్ఎస్ ఇద్దరు సభ్యులు లేరు. అదే సమయంలో రాష్ట్ర ఏర్పాటు ను కాంగ్రెస్ యూ టర్న్ తీసుకుంది. దీంతో అనేక మంది ఆత్మహత్య చేసుకున్నారు. వీరందరి ఆత్మహత్యలకు కాంగ్రెస్ పార్టీ కారణం కాదా. వాజపేయి చాలా సాఫీగా ఒక్క రక్తం చుక్క పడకుండా మూడు రాష్ట్రాలు ఇచ్చారు' అని రామచంద్ర రావు గుర్తు చేశారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

- స్పీకరస్ సహా 9మంది వివరణ కోరిన హైకోర్టు
- విచారణ మే 6కు వాయిదా



హైదరాబాద్,ఏప్రిల్16 : తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత వేటు వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 9 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పార్టీ మారలేదని స్పీకర్ ప్రకటించిన 9 మంది ఎమ్మెల్యేల తో పాటు, స్వయంగా స్పీకర్ కూడా ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. వీరంతా తమ వాదనలతో కూడిన కౌంటర్ అఫిడవిట్‌లను దాఖలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జాబితాలో ఉన్న ఎమ్మెల్యేల్లో దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాష్‌గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి (సంజయ్), తెల్లం వెంకట్రావు ఉన్నారు. గతంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన ఈ ఎమ్మెల్యేలు సాంకేతికంగా పార్టీ మారలేదని, వారు ఇంకా బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారనే అర్థం వచ్చేలా స్పీకర్ తీర్పునిచ్చారు. అయితే, వారు బహిరంగంగానే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. స్పీకర్ నిర్ణయం ఏకపక్షంగా ఉందన్నది వారి ప్రధాన వాదన. ఈ కేసులో లోతైన విచారణ అవసరమని భావించిన హైకోర్టు, తదుపరి విచారణను మే 6వ తేదీకి వాయిదా వేసింది. ఈలోగా ప్రతివాదులందరూ తమ కౌంటర్లను దాఖలు చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఈ కేసులో హైకోర్టు తీర్పు ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ కలిగిస్తోంది. ఒకవేళ కోర్టు అనర్హత వేటు విషయంలో కఠినంగా వ్యవహరిస్తే, రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉంటుందా అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా ఉంది.

balagamtv100@gmail.com

# మంత్రాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- బొలెరోను ఢీకొన్న రెడీమిక్స్ వాహనం
- ప్రమాదంలో 8మంది మృతి.. పలువురికి గాయాలు
- మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు



**కర్నూలు,ఏప్రిల్16 :** కర్నూలు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంత్రాలయం మండలం చిలకలడోన వద్ద బొలెరో వాహనం-రెడీమిక్స్ లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో 8 మంది మృతిచెందగా.. 13 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఎమ్మిగనూరులోని ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు మృతిచెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, బాలిక ఉన్నారు. కర్ణాటకలోని చిక్‌మంగళూరుకు చెందిన భక్తులు మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కుమార్ (60), దీపిక వీణ (35), సునీల్ (40), బెల్లి (3), పుట్టమ్మ (60), మీనాక్షి (50), తాయమ్మ (60), లోలాక్షిగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల విచారణ వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సాను భూతి తెలిపారు. ఈ ప్రమాదంపై ఏపీ మంత్రులు భరత్, జనార్దన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

# బోట్లు తయారీ కంపెనీని తరిమేస్తారా

- పెట్టుబడులు వస్తే తట్టుకోరా జగన్ గారూ
- ఇదేం రాక్షస మనస్తత్వమో
- లోకేశ్ ఆగ్రహం



**అమరావతి,ఏప్రిల్16 :** దేశ రక్షణకు అధునాతన బోట్లు తయారు చేసే కంపెనీ రాష్ట్రానికి వస్తే స్వాగ తించాల్సిందిపోయి.. తరిమేస్తానని జగన్ అనడమేంటని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ఇదేం రాక్షస మనస్తత్వమనిఅన్నారు. మత్స్యకారులపిల్లలకు ఉద్యోగాలు వస్తాయంటే.. ఆనందించాల్సింది పోయి, అడ్డుకుంటాననడంముమ్మాటికీ సైకోయిజమేనని వ్యాఖ్యానించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. తల్లిని తరిమేసి,చెల్లిని గెంటేసిన జగన్‌కు దైవం అంటే భక్తి లేదు.దేశం అంటే ద్వేషం. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారు.ఉద్యోగాలువస్తున్నాయంటే దోపిడీ అని గగ్గోలు పెడుతున్నారు. నిలువెల్లా స్వార్థం, మనసంతా విధ్వంసం నిండి ఉన్నాయి. అమరావతిని మార్చేస్తాం.. కట్టినవన్నీ కూల్చేసి, కంపెనీలన్నీ వెళ్లగొడతామంటున్నారు. జగన్ మోహన్‌రెడ్డి సర్.. ఇవేం రాక్షస చేష్టలుఅనిలోకేశ్ ఆగ్రహంవ్యక్తం చేశారు.ఉద్యోగాలువస్తాయంటే ఉసూరు మంటూ ఏడుస్తారనివ్యంగ్యంగాఅన్నారు.రప్పా.. రప్పా నరుకుతాం.. అమరావతిని మార్చేస్తాం.. కట్టి నవన్నీ కూల్చేస్తాం.. ఏమిటీ దుర్మార్గ పనులు జగన్‌రెడ్డి? అంటూ వైసీపీ అధినేతను మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా సూటిగా నిలదీశారు. దేశ రక్షణకు అధునాతన బోట్ల తయారీ కంపెనీ రాష్ట్రానికి వస్తే.. స్వాగతించాల్సింది పోయి తిరిమేస్తానంటారా? ఇదేం రాక్షస మనస్తత్వం? అంటూ జగన్ వైఖరిని మంత్రి లోకేశ్ ఎండగట్టారు.మత్స్యకారుల పిల్లలకు వెయ్యి కిపైగా ఉద్యోగాలు వస్తాయంటే.. ఆనందించాల్సింది పోయి అడ్డుకుంటామనడం సైకోయిజమే అవుతుం దంటూ జగన్‌వ్యక్తిత్వాన్ని మంత్రి లోకేశ్ వివరించారు.

# పక్కా ప్లాన్ ప్రకారమే సమావేశాలు

- లోక్‌సభ సీట్లు పెంచడంపైనే మీ దృష్టి
- మహిళా రిజర్వేషన్లను ఎవ్వరూ వ్యతిరేకించడం లేదు
- చాణుక్యుడు బతికుంటే మీ కుయుక్తికి ఆశ్చర్య పోయేవాడు
- లోక్‌సభలో ప్రియాంక సెటైర్లు... అమిత్‌షా నవ్వులు



**న్యూఢిల్లీ,ఏప్రిల్16:** కేంద్రం ప్రతిపాదించిన మహిళా రిజర్వేషన్‌బిల్లుపై ఎంపీ ప్రియాంకా గాంధీ మాట్లాడుతూ...చాణుక్యుడు కూడా ఇంత పక్కాగా ప్లాన్ చేసి ఉండలేదనిఅన్నారు. మహిళా కోటా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదని, అయితే దీనిని అమలు చేయడా నికిడీలిమిటేషన్ చేస్తుండటంపైనే తమ అభ్యంతరాలు ఉన్నాయని లోక్‌సభలో ఆమె అన్నారు. ఎన్నికల్లో పైచేయి సాధించడానికి ఇది ఒక రాజకీయ అస్త్రం అనిఆమెఆరోపించారు.భారత రాజ్యాంగాన్ని దెబ్బతీయడానికి బీజేపీ తన పార్టీ పునాదులను బలోపేతం చేసుకుంటోందని ఆమె అన్నారు. ఇదిలా ఉంటే, చాణక్యుడిని ప్రస్తావిస్తూ ఆమె వేసిన సెటైర్లు సభలో నవ్వులు పూయించాయి. కేంద్రంహోంమంత్రి అమిత్ షా కూడా ప్రియాంకా వ్యాఖ్యలకు నవ్వారు. మీరంతాపక్కా ప్లాన్‌తోవచ్చారు.ఈ రోజు గనుక చాణక్యుడు బతికి ఉంటే మీ కుయుక్తికి ఆయన ఆశ్చర్యపోయి ఉండేవారని ఆమె అన్నారు. రాష్ట్ర ఎన్నికల సమయంలో హఠాత్తుగా పార్లమెంట్ ఏర్పాటు చేయడం, ఎన్నికలకుఒకరోజు ముందే ముసాయిదా ముందుకు తేవడం, మహిళా అభ్యున్నతి కోసం మోడీ అతిపెద్ద నిర్ణయం తీసుకున్నారని మీడియాలో చర్చ జరిపించడం, ప్రతీ ఒక్కరూ ఆయనకు మద్దతు ఇచ్చేలా చేయడం, ఇలా ప్రతిపక్షాలను సందిగ్ధంలో పడేయడం అంతా ప్లాన్ అంటూ ఆమె ఆరోపించారు. ఈ వ్యాఖ్యలుకే అమిత్ షాతో పాటు మంత్రులు కిరెన్ రిజిజు నవ్వారు. అంతకముందు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్ని తప్పుపట్టిన ఆమె.. అందులో జవహర్‌లాల్ నెహ్రూ పేరు వినిపించకపోవడం గమనార్హం అని అన్నారు. మహిళల హక్కుల పట్ల బీజేపీ నేతలే ఛాంపియన్లుగా భావిస్తున్నారని ఆమె విమర్శించారు. మోదీ ప్రసంగంలో నెహ్రూ పేరు వినిపించకపోవడం ఆశ్చర్యం కలిగించింది. రిజర్వేషన్లపై 2018లోనే ప్రధాని నరేంద్ర మోదీకి రాహుల్ గాంధీ లేఖ రాశారు. 2019లోపే రిజర్వేషన్లు అమలు చేయాలని రాహుల్ కోరారు. ప్రధాని మోదీ సగం సమాచారం మాత్రమే వెల్లడించారు. ఇవాళ ప్రధానంగా రిజర్వేషన్ల కోటాపై చర్చ కాదు.. లోక్‌సభ సీట్లను 850కి పెంచడంపైనే. మోదీ ప్రభుత్వం లోక్‌సభ సీట్ల పెంపుపైనే ఆసక్తి కనబరుస్తోంది.ఆవిషయంలో ప్రభుత్వానికి అంత తొందరెందుకని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లను ఎవరూ వ్యతిరేకించలేదు. రాహుల్ స్వయంగా మోదీ దగ్గరకు వెళ్లి మరీ మద్దతు తెలిపారు. ఆ బిల్లుపై క్రెడిట్‌ను మోదీ.. కాంగ్రెస్‌కు ఇవ్వలేదు. దేశ మహిళలకు కాంగ్రెస్ ఎంతో సేవ చేసింది. బిల్లు విషయంలో మహిళలను బీజేపీ తప్పుదోవ పట్టిస్తోంది. మహిళా బిల్లును ఎవరు వ్యతిరేకిస్తున్నారో మోదీ చెప్పాలి.కులగణనకుమోదీ ఎందుకు భయపడుతున్నారు? ఓబీసీలకు న్యాయం జరగాలి.. వారి హక్కులను ఎవరూ కాలరాయలేరు' అని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో 17 నుంచి 26కు ఎంపిల సంఖ్య

- ఎపిలో 25 నుంచి 38కి పెరుగుదల
- డీలిమిటేషన్‌పై హోంమంత్రి అమిత్ షా వెల్లడి
- దక్షిణాదికి అన్యాయం జరగదని వివరణ



**న్యూఢిల్లీ,ఏప్రిల్16:** డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇది కావాలని చేస్తున్న ప్రచారంగా తిప్పికొట్టారు. ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయన్నారు. తెలంగాణలో 17 నుంచి 26కు పెరుగుతాయని చెప్పారు. కర్ణాటకలో 28 నుంచి 42కు, తమిళనాడులో 39 నుంచి 59కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయని చెప్పారు. దక్షిణాది జనాభా శాతం కంటే ఎక్కువ సీట్లు పెరుగుతాయని పేర్కొన్నారు. విపక్షాలు అవాస్తవాలు చెబుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ సంబంధిత బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా అమిత్‌షా ఈ వివరాలు వెల్లడించారు. జనాభా గణన ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, కుల గణన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని , ప్రస్తుతం గృహ గణన పనులు జరుగుతున్నాయని, జనాభా గణన జరిగినప్పుడు కుల గణన కూడా చేర్చుతామని ఆయన చెప్పారు. మత ఆధారిత రిజర్వేషన్ల ఆలోచనను అమిత్ షా తిరస్కరించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం ఆమోదయోగ్యం కాదని, మతం ఆధారంగా ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన చెప్పారు. రాజ్యాంగంలో అలాంటి అవకాశం లేదన్నారు. అఖిలేష్ యాదవ్ డిమాండ్లపై విమర్శలు చేస్తూ.. అఖిలేష్ యాదవ్ తన పార్టీ టికెట్లన్నీ ముస్లిం మహిళలకు ఇవ్వొచ్చని, ఆయన పార్టీకి ఎలాంటి సమస్యల ఉండదని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన అన్నారు.

# మహిళా బిల్లు, పునర్విభజనపై మొసలి కన్నీళ్లు

- డిఎంకె తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి తేజస్వీ సూర్య
- రేవంత్ హైబ్రిడ్ మోడల్‌పైనా ఆగ్రహం
- కాంగ్రెస్ తీరుపై మండిపడుతూ.. ఎపి విభజనపై వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్16 :** లోక్‌సభలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరుగుతున్న చర్చ సందర్భంగా కర్ణాటకకు చెందిన బీజేపీ యువ ఎంపీ తేజస్వి సూర్య విపక్షాలపై, ప్రధానంగా డీఎంకే పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అలాగే తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి హైబ్రిడ్ మోడల్‌పైనా విమర్శలు గుప్పించారు. పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుం దంటూ డీఎంకే చేస్తున్న వాదనలను ఆయన 'మొసలి కన్నీళ్ల'గా అభివర్ణించారు. 'ప్రతి పౌరుడి ఓటుకు సమాన విలువ ఉండాలన్నది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అన్నారు. జనాభా ప్రాతిపదికన స్థానాల కేటాయింపు జరగడం ప్రజాస్వామ్య సూత్రం' అని తేజస్వి సూర్య పేర్కొన్నారు. డీఎంకే వంటి పార్టీలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉత్తరాది-దక్షిణాది విభజనను సృష్టించాలని చూస్తు న్నాయని ఆయన ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గుతాయనే ఆందోళనలను ఆయన తోసిపుచ్చారు. 'ప్రధాని మోదీ నాయకత్వంలో ఏ ఒక్క రాష్ట్రానికీ అన్యాయం జరగదు. మొత్తం సీట్ల సంఖ్య పెరగడం వల్ల అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం మెరుగుపడుతుందే తప్ప తగ్గదని ఆయన స్పష్టం చేశారు. కేవలం భయాందోళనలు సృష్టించడం ద్వారా మహిళా రిజర్వేషన్ల అమలును అడ్డుకోవాలని డీఎంకే ప్రయత్నిస్తోందని విమర్శించారు. గతంలో మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలతో డీఎంకే జట్టు కట్టిందని, ఇప్పుడు మహిళల కోసం మాట్లాడుతుండటం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు. 2029 నాటికి మహిళలకు 33 శాతం కోటాను అమలు చేయాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని అడ్డుకోవడానికి డీఎంకే కుంటి సాకులు వెతుకుతోందని మండిపడ్డారు.పునర్విభజన అనేది జనాభా గణాంకాల ప్రకారం జరిగే రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని, దీనిని రాజకీయ కోణంలో చూడటం సరికాదని తేజస్వి సూర్య తన ప్రసంగంలో నొక్కి చెప్పారు. ఈ బిల్లుల ద్వారా భారతదేశ పార్లమెంటరీ వ్యవస్థలో మహిళలకు సరైన గౌరవం లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇకపోతే తెలంగాణ సిఎం హైబ్రిడ్ మోడల్‌ను ఆయన ఫూలిష్ ఆర్యగుమెంట్‌గా అభి వర్ణించారు. జిఎస్‌డిపి అంటూ చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. ఇది రాజ్యాంగం ప్రకారం చెల్లదని అన్నారు. అలాగే తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వివాదాస్పద కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను పాకిస్తాన్ తో పోల్చారు. బ్రిటీష్ వారి కంటే చెత్తగా ఏపీని విభజించారని ఆరోపించారు. భారత్ నుంచి పాకిస్తాన్ ను విడదీసినట్లుగా ఏపీని విభజించారని అన్నారు. ఇలాంటి విధానాలతో ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి హైబ్రిడ్ మోడల్ అంటూ చేస్తున్న వాదనలను తిప్పి కొట్టారు. జిఎస్ డిపి బాగా ఉన్నప్పుడు సీట్లు పెంచితే...తగ్గితే సీట్లు తగ్గిం చాలా అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ విధానాలే ఇలా ఉంటాయని అన్నారు.

# పార్లమెంట్ ఆమోదంతోనే తెలంగాణ ఏర్పాటు

- తేజస్విది మిడిమిడి జ్ఞానం అంటూ సింగిరెడ్డి విమర్శలు



**హైదరాబాద్,ఏప్రిల్16 :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్-భారత్ విభజనతో పోల్చడం దుర్మార్గమని విమర్శించారు. భారత రాజ్యాంగానికి లోబడి, పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితమని స్పష్టం చేశారు. దశాబ్దాల పోరాటం ఫలితంగా తెలంగాణ సాక్షాత్కరించిందని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. మిడిమిడి జ్ఞానం, అవగాహన లోపంతో బీజేపీ ఎంపీలు తెలంగాణ ఏర్పాటు మీద అవాకులు చెవాకులు పేలుతున్నారని మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియపై బీజేపీ దాడి చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు.. తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ఖండించాలన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ విభజన విషయంలో చేసిన వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య, బీజేపీ పార్టీ క్షమాపణ చెప్పాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.మరోవైపు.. తెలంగాణపై తేజస్వి సూర్య దాడిని బీఆర్ఎస్ కూడా ఖండించింది. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగానికి అవమానం జరిగిందని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ అన్నారు. తెలంగాణ ఎంపీల కు పౌరుషం ఉందా అని ప్రశ్నిస్తూ.. రాష్ట్రాన్ని అవమానిస్తుంటే ఢిల్లీలో ఊడిగం చేస్తున్నారా అని మండిపడ్డారు. 'ఢిల్లీలో డప్పు కొట్టే ఎంపీలకు తెలంగాణ ఆత్మగౌరవం పట్టదా? తేజస్వి సూర్య అజ్ఞాన సూర్యుడు. బలిదానాల చరిత్ర తెలంగాణ.. అది నీ బుర్రకెక్కితేనే నోరు తెరువు. మొరిగే ఎంపీలని ఆపండి.. లేదంటే తెలంగాణ గడ్డపై బీజేపీకి అడుగుపెట్టే అర్హత లేదు' అని సూర్య ప్రసంగంపై ఘాటుగా స్పందించారు. అటు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా ఎంపీ తేజస్వి వ్యాఖ్యలపై మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా అవమానం జరిగిందని.. తెలంగాణ ఏర్పాటును పాకిస్థాన్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ సూర్య క్షమాపణలు చెప్పాలని హరీశ్ డిమాండ్ చేశారు.

# డీలిమిటేషన్‌పై కుట్ర రాజకీయాలు

- ఉత్తరాది దక్షిణాది అంటూ విభజన రేఖలు
- మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



**హైదరాబాద్,ఏప్రిల్16 :** కాంగ్రెస్ మరోసారి దేశ విభజనకు కుట్రలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుఆరోపించారు. సౌత్, నార్త్ అంటూ కాంగ్రెస్ పెద్ద కుట్ర చేస్తోందన్నారు. డీలిమిటేషన్‌పై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు పార్టీ కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.గతంలో మహిళా బిల్లు అమలు చేయాలన్న రాహుల్‌గాంధీ.. ఇప్పుడెందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. నార్త్‌లో కాంగ్రెస్ పోయిందని.. త్వరలో సౌత్‌లో కూడా పోతుందంటూ వ్యాఖ్యానించారు. రేవంత్ ట్రాప్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పడరని.. సౌత్ ప్రజలు తెలివైన వారన్నారు. రేవంత్ రెడ్డి నార్త్ సౌత్ డివిజన్ రాజకీయాలు చేస్తున్నారంటూ టీబీజేపీ చీఫ్ మండిపడ్డారు. రీజినల్ పార్టీలు మాట్లాడుతున్నాయంటే ఏదో అనుకోవచ్చు.. కానీ కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీ ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు రాంచందర్‌రావు పేర్కొన్నారు. కేరళ కంటే తెలంగాణ జనాభా ఎక్కువ. కేరళలో 20 ఎంపీ సీట్లు ఉంటే.. తెలంగాణలో 17 మాత్రమే ఉన్నాయి. సీఎం రేవంత్ ముందు కేరళలో సీట్లు తగ్గించమని కోరాలి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా జనాభా ఉన్న రాష్ట్రాల్లో తక్కువ సీట్లు ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ చేయాలని రాహుల్ గాంధీ కొత్త పార్లమెంట్ భవనంలోనే కోరారు. ఇప్పుడు 543 సీట్లలోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణ పాటించడం వల్ల జనాభా తగ్గింది.. ఉత్తరాదిన పాటించలేదని రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి వితండ వాదం చేస్తున్నారు. జీఎస్‌డీపీ మీద సీట్లు పెంచమనడం సరైంది కాదు. లోక్‌సభలో పెప్పర్ స్ప్రే చేయాలనే ప్లాన్‌లో కాంగ్రెస్ ఉంది. రాహుల్ గాంధీకి మించి రేవంత్ జాతీయ నాయకుడిగా ఎదుగుతున్నారు. రాహుల్ గాంధీకి సబ్జెక్ట్ తెలియక మాట్లాడటం లేదా? రేవంత్‌కు సబ్జెక్ట్ ఎక్కువ ఉండి మాట్లాడుతున్నారా? డీలిమిటేషన్‌ను ముందు వ్యతిరేకించింది స్టాలిన్. రేవంత్‌రెడ్డి మాత్రమే దక్షిణాది, ఉత్తరాది అని వైషమ్యాలు సృష్టిస్తున్నారు. తెలంగాణలో 50 శాతం సీట్లు పెరిగితే.. యూపీలో 50 శాతం పెరుగుతాయి. దక్షిణాదిలో సీట్లు గతంలోనే తగ్గాయి.. ఇప్పుడు తగ్గుతున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణన సక్రమంగా జరగలేదు. మా గల్లీలో ఎవరి ఇంటికీ ఎన్యూమరేటర్ రాలేదు. ఉత్తరాదిలో కాంగ్రెస్ లేదు.. దక్షిణాదిలో కూడా పోతుంది. దక్షిణాదిలో కాంగ్రెస్ కంటే భాజపాకే ఎక్కువ ఎంపీ సీట్లు ఉన్నాయి. దేశంలో ఎప్పుడూ ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో లబ్ధి పొందడానికే అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ ఎన్నికల తర్వాత పెడితే యూపీ ఎన్నికలు అంటారు.. ఆ తర్వాత పెడితే తెలంగాణ ఎన్నికలు అంటారు. అందుకే వన్ నేషన్ వన్ ఎలక్షన్ వస్తే మంచిదఅని రామచందర్ రావు అన్నారు.

# ఢిల్లీ ఎయిర్‌పోర్టులో తప్పిన ప్రమాదం

- రన్‌వేపై ఆగివున్న ఆకాశ్ విమానాన్ని ఢీకొన్న స్పైస్‌జెట్



**న్యూఢిల్లీ,ఏప్రిల్16 :** దేశ రాజధాని దిల్లీ ఎయిర్ పోర్టులో స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. రన్‌వేపై ఆగి ఉన్న ఆకాశ ఎయిర్ విమానాన్ని స్పైస్‌జెట్ విమానం పక్కనుంచి ఢీకొట్టింది. అయితే, ఈ ఘటనలో ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నట్లు విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. దిల్లీ నుంచి హైదరాబాద్ బయల్దేరేందుకు ఆకాశ ఎయిర్ విమానం రన్‌వేపై ఉంది. అదే సమయంలో పార్కింగ్ వైపు ప్రయాణిస్తున్న స్పైస్‌జెట్ విమానం.. ఆకాశ విమానాన్ని పక్కనుంచి తాకుతూ వెళ్లింది. ఈ ప్రమాదంలో స్పైస్‌జెట్ కుడివైపు రెక్క భాగం ధ్వంసమవ్వగా.. ఆకాశ ఎయిర్ విమానం ఎడమవైపు భాగం స్వల్పంగా దెబ్బతింది. ప్రమాదంపై ఆకాశ ఎయిర్ అధికార ప్రతినిధి స్పందించారు. ఈ ఘటనతో ప్రయాణికులు, సిబ్బందిని వెంటనే విమానం నుంచి కిందకు దింపాం. వారి భద్రత మా ప్రథమ ప్రాధాన్యం. ప్రయాణికులను హైదరాబాద్ పంపించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం అని వెల్లడించారు. అటు స్పైస్‌జెట్ కూడా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు.

## తేజస్వి ఎంపి సభ్యత్వం రద్దు చేయాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్య

**హైదరాబాద్,ఏప్రిల్16:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. తేజస్వి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే విఘాతం కలిగించేలా ఉన్నాయని, వాటిని లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. అలాగే తేజస్వి లోక్‌సభ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. 'తెలంగాణ డీఎన్ఏ ఉన్న ఎవరైనా తేజస్వి వ్యాఖ్యలను ఖండించాలి. ఈ విషయమై తెలంగాణ బీజేపీ ఎంపీలు ఎందుకు స్పందించడం లేదన్నారు. తేజస్వి సూర్య ఓతెలివిలేని వ్యక్తి( అంటూ విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఏర్పాటుపై ఇంత అజ్ఞానంగా మాట్లాడతారా? రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన రాష్ట్రాన్నే అవమానిస్తారా.? తేజస్వి రాజ్యాంగాన్ని కించపరిచేలా మాట్లాడారు. పోరాటం ద్వారా ఏర్పాటైన తెలంగాణను అవమానించారు' అని పొన్నం పేర్కొన్నారు.

## తేజస్వీ వ్యాఖ్యలు సరికాదు: వద్దిరాజు

**హైదరాబాద్,ఏప్రిల్16 :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య దేశ విభజనతో పోల్చడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన ప్రజలు అహింసా మార్గంలో ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం యావత్ ప్రపంచానికి తెలిసిందేనని పేర్కొన్నారు. ఈ వాస్తవాన్ని మర్చిపోయి బీజేపీ ఎంపీ దేశ విభజనతో పోల్చడం దుర్మార్గమన్నారు. దేశ అత్యున్నత చట్టసభలో కనీస అవగాహన లేకుండా మాట్లాడిన ఆయన తెలంగాణ ప్రజలను అవమానించడమేనని, ఈ వ్యాఖ్యల్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన తెలంగాణకు చెందిన బీజేపీ,కాంగ్రెస్ ఎంపీలు తీవ్రంగా ఖండించాలని కోరారు.

## ఎసిబికి చిక్కిన విద్యుత్ ఎడిఇ

### 30వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత

**నల్గొండ,ఏప్రిల్16:** రాష్ట్రంలో ప్రతిరోజు అవినీతి అధికారులు ఏసీబీకి పట్టుబడుతున్నారు. తాజాగా నల్గొండ జిల్లా దేవరకొండ ఏడీఈ సిరికొండ సైదులు గురువారం బాధితుడు నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ వలకు చిక్కాడు. గత సంవత్సరం కంబాలపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌పై పిడుగుపడి మరమ్మతులకు గురైంది. మరమ్మతులకు అయిన రూ.10 లక్షల బిల్లుల కోసం అధికారిని సంప్రదించగా లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు నల్గొండ ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకుని, కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు.

## దేశవ్యాప్తంగా మండుటెండలు

### అప్రమత్తంగా ఉండాలన్న ఐఎండి



**న్యూఢిల్లీ,ఏప్రిల్16 :** దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు భగభగమండుతున్నాడు. మధ్యాహ్నం బయట తిరగాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశంలోని చాలా ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో 46 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. వడగాల్పుల కారణంగా జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.ఎండలు దంచికొడుతున్న నేపథ్యం లో కేంద్ర ఆరోగ్య శాఖ ప్రజలకు కీలక సూచనలు చేసింది. వడదెబ్బలు తగిలే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ గురువారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాడ్పులు తీవ్రతరం అవుతున్నాయి. వడదెబ్బల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండండి. వీలైనంత ఎక్కువ నీళ్లు తాగండి. ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో కష్టమైన పనులు చేయకండి. లైట్ కలర్ దస్తులు ధరించండి. తరచుగా విశ్రాంతి తీసుకుంటూ ఉండండి. వడదెబ్బ తగిలితే .. వెంటనే ఆ వ్యక్తిని చల్లని ప్రదేశానికి తరలించండి. నేలపై పడుకోబెట్టండి. నీళ్లలో తడిపిన బట్టను కప్పండి. చల్లని నీళ్లు తాగించండి.

# ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమం

- ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో
- రెండేళ్ల ప్రభుత్వ విజయాలను వివరించిన అధికారులు..
- తెలంగాణ రాష్ట్ర గీతంతో సభ ప్రారంభం



**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి వివిధ శాఖలు సాధించిన విజయాలను మండల స్థాయి అధికారులు వివరించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని నేవూరి లక్ష్మీ మల్లారెడ్డి ఏసీ ఫంక్షన్ హాల్ లో గురువారం ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్ అఫ్జల్ బేగం అధ్యక్షతన జరిగింది. మొదట సభను తెలంగాణ రాష్ట్ర గీతంతో ప్రారంభించారు తర్వాత స్పెషల్ ఆఫీసర్ అఫ్జల్ బేగం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని సభలో చదివి వినిపించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి సభలో అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అఫ్జల్ బేగం మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లేలా తెలంగాణ ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల పరిష్కారం చేపట్టారన్నారు. పంటల మార్పిడి పద్ధతిని రైతులు పాటించి అధిక ఆదాయాలను పొందాలి. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రైతాంగం పంట మార్పిడి పద్ధతిని అవలంబించి అధిక లాభాలను పొందాలని ఆమె పిలుపునిచ్చారు. వరి పంటలో సన్నాళ్లనే పండించాలని మక్కా జొన్న సన్ఫవర్ వేరుశనగ పెసర భబ్బర చిరుధాన్యాల పంటలను ఫామ్ ఆయిల్ తోటలను పెంచాలని ఆమె కోరారు, గతంలో పేదలు తినే అంబలి మక్కా జొన్న ఘట్కలను నేడు రెస్టారెంట్లలో పెద్దపెద్ద ఏసి హోటళ్లలో తినే రోజులు వచ్చినాయని ఆమే గుర్తు చేశారు.

సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ.. మండలంలో ఎంతోమంది ఇల్లు లేని నిరుపేదలు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకొని ఎంతో సంబరంగా గృహప్రవేశాలు చేసుకుంటున్నారని వాళ్ళ ముఖాలలో ఆనందం సంతోషం వ్యక్తం అవుతుంది అంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి నిదర్శనం అన్నారు, మండలంలో కొందరు ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుకోకపోవడం వల్ల వాటిని అధికారులు క్యాన్సల్ చేశారని వాటిని అదే గ్రామానికి మళ్లీ మంజూరు చేయడం జరిగుతుందని వాటిని త్వరితగతిన లబ్ధిదారులు పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ చిన్న భిన్నంగా ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి సర్కార్ ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలను చేపడుతుందని అటువంటి ప్రభుత్వానికి ప్రజలు ఆశీర్వదించి అండగా ఉండాలని అల్మాస్ పురం సర్పంచ్ వెంకట్ రెడ్డి హరిదాస్ నగర్ సర్పంచ్ సిరం నాగరాజు యాదవ్ లు కోరారు.

తిమ్మాపురం సర్పంచ్ అందె సుభాష్, ధూమాల సర్పంచ్ శరవిందు లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్పంచులు గెలిచిన చోట ప్రభుత్వ నిధులు ఇస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు గెలిచిన చోట నిధులు ఇవ్వటం లేదని పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ప్రజా పాలన ప్రభుత్వంలో అలా జరగకూడదని వారు ఆరోపించారు. అనంతరం నేవూరి లక్ష్మి మల్లారెడ్డి ఏసి ఫంక్షన్ హాల్ లో వివిధ శాఖల అధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు, ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయగా సభలో పాల్గొన్న వారందరూ తిలకించారు. స్క్రీన్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని సభలో ప్రదర్శించడం లో విఫలమయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ షేక్ సబేరా బేగం తహసిల్దార్ సుజాత ఎంపీడీవో సత్తయ్య మండల స్థాయి అధికారులు సర్పంచులు ఎలగందుల నరసింహులు, కొండ రమేష్, గౌడ్ బాలరాజు, నర్సా గౌడ్, అజ్మీర తిరుపతి గౌడ్, ఇల్లందుల గీతాంజలి, మాదాజీ, మాదాసు స్రవంతి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయా గ్రామాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా పాలనతోనే ప్రగతి సాధ్యం..



- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మన జిల్లానే టాప్..
- జిల్లాలో పకడ్బందీగా 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' అమలు
- కలెక్టర్ గరిమ అగ్రవాల్

**బలగం టీవీ, ఇల్లంతకుంట:**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలను అత్యంత పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ప్రజా పాలనతోనే గ్రామాల ప్రగతి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో నిర్వహించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో గురువారం మండల సభ నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులు, మహిళా సంఘాల బాధ్యులు, రైతులు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గీతంతో ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశం వినిపించారు. అరైవ్.. అలైవ్ కింద ప్రతిజ్ఞ చేశారు. రోడ్డు భద్రత నియమాలు వివరించారు. పలు అంగన్వాడీ కేంద్రాలకు ఆక్వాగార్డ్ నీటి శుద్ధి యంత్రాలు పంపిణీ చేశారు. దివ్యాంగుడికి వీల్ చైర్ అందజేశారు. ఇల్లంతకుంట మండలంలో ప్రజా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను లబ్ధిదారుల జాబితాను ఎంపీడీఓ శశికళ వెల్లడించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లా మొత్తంలో నూతన రేషన్ కార్డులు 23,131 మంజూరు చేశామని, రూ. 500లకే ఇప్పటిదాకా 3,91,247 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని వెల్లడించారు. జిల్లాలో ఇప్పటిదాకా 1,648 ఇండ్లు పూర్తి అయ్యాయని, రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయిన జాబితాలో జిల్లా మొదటి స్థానంలో ఉందని తెలిపారు. అలాగే 1,25,855 మందికి రైతు భరోసా అందిందని, 46,492 మందికి రుణమాఫీ అయిందని అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, భవిష్యత్ ప్రణాళికలు రచించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని, ప్రతి వాహనదారుడు ఇంటి నుంచి వెళ్లింది మొదలు ఇంటికి వచ్చే వరకూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని పిలుపు నిచ్చారు. ఇప్పటికే జిల్లాలో పారిశుధ్య పనులు చేయించామని,వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని అన్నారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా జిల్లాకు వచ్చిన మొబైల్ ఎక్స్ రే యంత్రం ప్రారంభించామని, 42 గ్రామాల్లో పరీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు.

**గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీ పక్కాగా అమలు చేయాలి..**

నో హెల్మెట్.. నో ఎంట్రీ కార్యక్రమాన్ని గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. అందరి రక్షణ కోసం ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం అవుతుందని తెలిపారు. మండలానికి కేటాయించిన వీఓఏ భవనాలు జూన్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రభుత్వ స్కూల్స్ విద్యార్థులకు త్వరలో బ్రేక్ ఫాస్ట్, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, దివ్యాంగులకు వాహనాలు పంపిణీ చేయనున్నామని తెలిపారు. ఇందిరా కుటుంబ జీవిత బీమా అమలు చేయనున్నదని అన్నారు . రైతులు వరితో పాటుగా ఆయిల్ పామ్ సాగు చేయాలని, దీంతో మంచి దిగుబడి, మద్దతు ధర వస్తునద్నని, రైతులకు సబ్సిడీ పై మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తారని అన్నారు.

**పోషక పదార్థాలతో ఉపయోగాలు తెలిపే స్టాళ్లు.**

వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఆద్వర్యంలో ఆయిల్ పామ్, పురుగు మందులు పిచికారి చేసే డ్రోన్, నానో యూరియా విశేషాలు వెల్లడిస్తూ.. స్త్రీ శిశు సంక్షేమ శాఖ పోషక పదార్థాలతో ఉపయోగాలు తెలియజేస్తూ.. మహిళా సంఘాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వస్త్రాలు, ఆహార పదార్థాల స్టాళ్లను పరిశీలించి.. పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలను కలెక్టర్ గరిమ అగ్రవాల్ అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తహసిల్దార్ సురేష్, ఎంపీడీఓ శశికళ, సర్పంచ్ మామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.



# అధిక ఉష్ణోగ్రతల నుంచి జాగ్రత్తలు వహిస్తూ విధులు నిర్వర్తించాలి..



- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈ సందర్భంగా గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న అధికారులకు,సిబ్బందికి అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వడగలుల నుండి రక్షణకు కూలింగ్ గ్లాసెస్ అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. తీవ్ర ఎండల సమయంలో విధులు నిర్వహించే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ట్రాఫిక్ సిబ్బంది, బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ మరియు వివిధ బందోబస్తు విధులలో పాల్గొనే వారు నీరు, గ్లూకోజ్ తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఎండల ప్రభావం తగ్గించే విధంగా తగిన రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని, తగిన జాగ్రత్తలతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగ వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ నియమలపై, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలపై, మైనర్ డ్రైవింగ్ పై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్.ఐ సురేష్, ఆర్.ఎస్.ఐ లు రాజు, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో నీరటి శ్రీనివాస్‌కు "దళిత రత్న అవార్డు" ప్రదానం..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

హైదరాబాద్ రవీంద్రభారతి వేదికగా డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవకులను సన్మానించారు. గత 16 సంవత్సరాలుగా దళిత, బహుజన, తెలంగాణ మరియు ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తున్న నీరటి శ్రీనివాస్ ని "దళిత రత్న అవార్డు"తో ఘనంగా సత్కరించారు. ఈ అవార్డును కో-కన్వీనర్ డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తనకు లభించిన ఈ గౌరవం ఎంతో ఆనందంగా ఉందని, తనపై నమ్మకం ఉంచి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అంబేద్కర్ మార్గంలోనే సమాజ సేవను కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యమకారులు పాల్గొని అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్నారు.




# వీధి కుక్కల దాడిలో బాలుడు మృతి..

**15 రోజుల పోరాటం ఫలించలేదు..**



**బలగం టీవీ, తంగళ్లపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో విషాద ఘటన చోటుచేసుకుంది. మహేష్--సంగీత దంపతుల కుమారుడు ఆదిత్య (బాలుడు) వీధి కుక్కల దాడికి గురై, 15 రోజుల పాటు ప్రాణాలతో పోరాడి చివరికి మరణించాడు. ఇంటి ముందు ఆడుకుంటున్న సమయంలో ఆకస్మికంగా వీధి కుక్కలు బాలుడిపై దాడి చేశాయి. ఈ దాడిలో ఆదిత్య కాలు తీవ్రంగా గాయపడింది. కుక్కల నుండి తప్పించుకునే ప్రయత్నంలో కిందపడిన అతనికి తలకు బలమైన గాయం అయింది. తీవ్ర గాయాల కారణంగా కుటుంబ సభ్యులు అతనిని వెంటనే హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. సుమారు 15 రోజుల పాటు వైద్యులు చికిత్స అందించినప్పటికీ, బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. చికిత్స కోసం సుమారు రూ.10 లక్షలు ఖర్చు చేసినప్పటికీ తమ కుమారుడిని కాపాడుకోలేకపోయామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. ప్రాంతంలో వీధి కుక్కల సమస్యపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా తనిఖీల్లో భాగంగా కరీంనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై విజిలెన్స్ దాడులు..

**బలగం టీవీ, కరీంనగర్:**

రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జరుగుతున్న అక్రమాలపై విజిలెన్స్ విభాగం ఉక్కుపాదం మోపింది. విజిలెన్స్ డీజీ శిఖా గోయల్ ఆదేశాల మేరకు అధికారులు బుధవారం ఏకకాలంలో పలు కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో భాగంగా కరీంనగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో విజిలెన్స్ బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియల్లో పారదర్శకత, అధికారుల పనితీరు, రికార్డుల నిర్వహణ, స్టాంప్ డ్యూటీ చెల్లింపులు తదితర అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, అక్రమాలపై వచ్చిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని ఈ తనిఖీలు చేపట్టినట్లు విజిలెన్స్ వర్గాలు వెల్లడించాయి. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ తరహా తనిఖీలు కొనసాగనున్నాయని, అవినీతి నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని విజిలెన్స్ శాఖ స్పష్టం చేసింది.



# చందుర్తిలో ఘనంగా 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' సభ..

**ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**బలగం టీవీ, వేములవాడ:**


చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' మండల సభను నిర్వహించాగా,ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. సభ ప్రారంభంలో తెలంగాణ గీతాన్ని ఆలపించగా, అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిన సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ 'అరైవ్.. అలైవ్' కార్యక్రమంలో భాగంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందాలనేదే ఈ సభ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అనంతరం పలు అంగన్‌వాడీ కేంద్రాలకు ఆక్వా గార్డ్ నీటి శుద్ధి యంత్రాలను, వ్యవసాయ అవసరాల కోసం డ్రోన్‌ను, లబ్ధిదారులకు మూడు నెలల కోటా సన్నబియ్యం పంపిణీ చేశారు. మండలంలో పథకాల అమలు తీరును ఎంపీడీఓ రాధ వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 525 మందికి మంజూరు కాగా, ఇప్పటికే 98 ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలిన 427 ఇళ్లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా 6,688 కుటుంబాలు గ్యాస్ సిలిండర్ లబ్ధి పొందుతున్నాయని, గృహజ్యోతి కింద 7,064 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందుతోందని పేర్కొన్నారు. అలాగే రైతు సంక్షేమంలో భాగంగా 3,535 మందికి రుణమాఫీ, 10,867 మందికి రైతు భరోసా వర్తించిందని వెల్లడించారు. మహిళా సంఘాల బలోపేతానికి 401 సంఘాలకు బ్యాంకు లింకేజీ, 831 సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించినట్లు వివరించారు. 10,119 మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు, 1,072 మందికి కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ పథకాలు అందాయని తెలిపారు.? అనంతరం వ్యవసాయ, ఉద్యానవన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను అదనపు కలెక్టర్ సందర్శించారు. పథకాల ద్వారా పొందుతున్న ప్రయోజనాలపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ భూపతి, ఎంపీఓ ప్రదీప్ కుమార్, వ్యవసాయ అధికారి దుర్గారాజ్ తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# సనుగుల గ్రామంలో ఎంపీ నిధులతో అభివృద్ధి పనుల ప్రారంభం

**బలగం టీవీ వేములవాడ:**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధులతో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం సనుగుల గ్రామంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను మంగళవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపీ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే ఎంపీ నిధుల ద్వారా మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు మరియు పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక అవసరాలను తీర్చేందుకు ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సనుగుల గ్రామ అభివృద్ధికి ఈ పనులు ఒక కీలక అడుగుగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు అల్లాడి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉప అధ్యక్షులు మారుత సత్తయ్య, చందుర్తి మండల అధ్యక్షులు మొకిలె విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సస్పెండ్

**బలగం టీవీ, హర్యానా**

హర్యానాలో కాంగ్రెస్ పార్టీ ఐదుగురు ఎమ్మెల్యేలపై కఠిన చర్యలు తీసుకుంది. గత నెలలో జరిగిన రాజ్యసభ ఎన్నికల సందర్భంగా 'క్రాస్–వోటింగ్'కు పాల్పడ్డారన్న ఆరోపణల నేపథ్యంలో గురువారం (ఏప్రిల్ 16) వారికి పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి సస్పెన్షన్ విధించింది.

పార్టీ హర్యానా విభాగపు క్రమశిక్షణ చర్యల కమిటీ (ణాూజ), మాజీ ఎంపీ ధరంపాల్ మాలిక్ నేతృత్వంలో సమావేశమై ఎమ్మెల్యేలు మహమ్మద్ ఇలియాస్ (పునహానా), మహమ్మద్ ఇస్రాయిల్ (హథిన్), రేణు బాలా (సధౌరా), షాలీ చౌదరి (నరైన్‌గఢ్), జర్నైల్ సింగ్ (రాటియా)లను సస్పెండ్ చేయాలని సిఫార్సు చేసింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించడం, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రావు నరేందర్ సింగ్ తెలిపారు. రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సిఫార్సుల మేరకు చర్యలు తీసుకున్నామని, దీనికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదం తెలిపినట్లు ఆయన వెల్లడించారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూలిపోవడానికి సిద్ధంగా ఉంది

- **మాజీ మంత్రి మోత్కుపల్లి**

**బలగం టీవి, హైదరాబాద్**




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడానికి సిద్ధంగా ఉందని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు హెచ్చరించారు. గురువారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, మాదిగలకు జరుగుతున్న అవమానాలను ఇక భరించలేమని పేర్కొన్నారు. సీఎం తన వెనుక జరుగుతున్న రాజకీయ పరిణామాలను గుర్తించుకోవాలని సూచించారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్నప్పటికీ, దానికి వ్యతిరేకంగా సమావేశాలు నిర్వహిస్తున్న పార్టీ నాయకులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రులపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఒక మంత్రి 10 శాతం కమీషన్లు తీసుకుంటున్నాడన్న ప్రచారం బహిరంగంగా జరుగుతోందని, ఆ మంత్రి ఎవరో ప్రజలకే తెలిసిన విషయమని అన్నారు. అవినీతి ఆరోపణలు ఉన్న మంత్రిని ఎందుకు మంత్రివర్గం నుంచి తొలగించడం లేదని ప్రశ్నిస్తూ, ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు ఉండాలంటే పారదర్శకంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు.



# సీట్ బెల్ట్ ధరించండి..- ప్రాణాలు కాపాడుకోండి..

- **జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

ప్రయాణంలో ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని, సీట్ బెల్ట్ ధరించడం ద్వారానే ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చు నిజిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ అన్నారు. 'అర్రైవ్ అలైవ్' ప్రోగ్రాంలో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని కలెక్టరేట్ చౌరస్తాలో రవాణా మరియు పోలీస్ శాఖల ఆధ్వర్యంలో రహదారి భద్రతపై భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఆధునిక వాహనాల్లో ప్రాణ రక్షణ కోసం ఉండే ఎయిర్ బ్యాగ్స్, కేవలం సీట్ బెల్ట్ ధరించినప్పుడు మాత్రమే సక్రమంగా ఓపెన్ అవుతాయని అన్నారు. సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల ప్రమాదం జరిగినప్పుడు ఎయిర్ బ్యాగ్స్ పనిచేయక ప్రాణనష్టం జరుగుతుందని హెచ్చరించారు. కేవలం డ్రైవర్ మాత్రమే కాకుండా, వాహనంలోని ఇతర ప్రయాణికులు కూడా తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ఉత్తమ పౌరులుగా నిలవాలని పట్టణ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వాహనదారులందరితో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. నిబంధనలు పాటిస్తూ సీట్ బెల్ట్ ధరించి ప్రయాణిస్తున్న వాహనదారులను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. వారికి వినూత్న రీతిలో మిఠాయిలు పంపిణీ చేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి పృధ్వీరాజ్ వర్మ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, పోలీస్ సిబ్బంది మరియు సుమారు 300 మంది వాహనదారులు పాల్గొన్నారు.




# ముగిసిన యోగా శిక్షణ తరగతులు

**బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట ,**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గత పది రోజుల నుండి యోగా శిక్షకులు నిర్వహిస్తున్న యోగా శిక్షణ తరగతులను గురువారం ముగిశాయి. గత పది రోజుల నుండి గ్రామంలోని శివాలయం కాలక్షేపమంటపంలో ఉదయం గ్రామస్తులకు దుంపేన రమేష్ యోగా చేయడం వలన కలిగే లాభాలను వివరిస్తూ యోగా నేర్పించారు. గ్రామస్తులు శ్రద్ధగా యోగా ఆసనాలు వేసే పద్ధతిని నేర్చుకున్నారు. యోగా శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సబేరా బేగంలు గ్రామస్తులతో కలిసి యోగా శిక్షకులు దుంపేన రమేష్ ను శాలువాతో సన్మానించారు. ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యులు మంతుర్తి దివ్యభారతి , అంబటి పద్మ, ఎస్కే సమాద్, నాయకులు షేక్ గౌస్, సిరిపురం మహేందర్, దొమ్మాటి రాజు, జెల్ల రవి, గణేష్ తదితరు పాల్గొన్నారు.

# తేజస్వీ సూర్య వ్యాఖ్యలు అవమానకరం

- **గజ్జెల నగేష్**

**బలగం టీవి, హైదరాబాద్**

తెలంగాణ ఏర్పాటును భారత్––పాకిస్తాన్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలు అజ్ఞానంతో పాటు అవమానకరమని తెలంగాణ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నగేష్ తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ద్వేషం లేదా విభజనతో పుట్టలేదని, అది దశాబ్దాలపాటు సాగిన ప్రజల పోరాటం, త్యాగాలు, ఆకాంక్షలు, ఆత్మగౌరవం ఫలితంగా ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ కోసం ప్రజలు ప్రాణత్యాగాలు చేశారని, కుటుంబాలు త్యాగాలు చేశాయని, యువత తమ భవిష్యత్తును పణంగా పెట్టిందని గుర్తుచేశారు. ఈ ఉద్యమానికి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వం వహించి కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ ఉద్యమాన్ని తక్కువ చేసి చూపడమే కాకుండా, పోరాడిన ప్రతి ఒక్కరి త్యాగాలను అవమానిస్తున్నాయని మండిపడ్డారు. పార్లమెంట్‌లో తెలంగాణకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఈ అంశంపై మౌనం వహించడం నిరాశాజనకమని విమర్శించారు. రాష్ట్ర గౌరవాన్ని కాపాడాల్సిన వారు స్పందించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణ గౌరవం, అస్థిత్వంపై నేరుగా చేసిన దాడి అని పేర్కొంటూ, వెంటనే క్షమాపణ చెప్పాలని గజ్జెల నగేష్ డిమాండ్ చేశారు.

# బీజేపీ ఎంపీ తెలంగాణపై తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

- **క్షమాపణ చెప్పాలి**
- **మంత్రి పొన్నం ప్రభాకర్**

**బలగం టీవి, హైదరాబాద్**




తెలంగాణపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

తెలంగాణ పట్ల బీజేపీ నాయకులు నిరంతరం విషపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. యూపీఏ ప్రభుత్వం విస్తృత సంప్రదింపులు, ప్రజల దీర్ఘకాల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. ఇది కోట్లాది ప్రజల ఆకాంక్షల ప్రతిఫలమని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల మనోభావాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ఖండించదగిన విషయమని అన్నారు. బ్రిటిష్ ఇండియా విభజన కంటే ఆంధ్రా–తెలంగాణ విభజన దారుణమని చెప్పడం పూర్తిగా అసత్యమని, చరిత్రను వక్రీకరించడమేనని మండిపడ్డారు.

డిలిమిటేషన్ అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సమయంలో తెలంగాణపై అనవసర వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణపై పదే పదే విమర్శలు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రజాకవి గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలు కూడా తెలంగాణ ప్రజల భావోద్వేగాలను దెబ్బతీశాయని అన్నారు.

అలాగే ప్రధాని నరేంద్ర మోదీ గతంలో తెలంగాణపై చేసిన వ్యాఖ్యలను ప్రజలు మర్చిపోలేదని, ప్రస్తుతం తేజస్వి సూర్య వ్యాఖ్యలు కూడా అదే ధోరణిలో ఉన్నాయని విమర్శించారు. తెలంగాణ గౌరవాన్ని కించపరిచే వారిని ప్రజలు సహించరని, వెంటనే క్షమాపణలు చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# డీలిమిటేషన్‌తో దేశ సమాఖ్య వ్యవస్థకు ముప్పు




- **అఖిలపక్ష నేతల ఆందోళన**

**బలగం టీవి, హైదరాబాద్**

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వల్ల దేశ సమాఖ్య వ్యవస్థకు ముప్పు వాటిల్లుతుందని న్యాయ నిపుణులు, సీనియర్ పాత్రికేయులు, రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ ఉత్తరాది ఆధిపత్యాన్ని పెంచి, దక్షిణాది రాష్ట్రాల అధికారాలను తగ్గించే ప్రయత్నమని విమర్శించారు. బేగంపేటలో తెలంగాణ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో పలువురు నేతలు పాల్గొని కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 18న బషీర్‌బాగ్‌లోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించాలని తీర్మానించారు.

తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం. కోదండరామ్ మాట్లాడుతూ, రాజ్యాంగ సవరణ పేరిట డీలిమిటేషన్‌పై స్పష్టత ఇవ్వడం లేదని విమర్శించారు. సీట్ల పెంపు విధానం పారదర్శకంగా లేదని, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశముందని అన్నారు. ఉత్తరాది ఆధిపత్యం పెరిగితే చిన్న రాష్ట్రాల పరిస్థితి సంక్షోభంలో పడుతుందని హెచ్చరించారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ, దక్షిణాది రాష్ట్రాలు చెల్లించే పన్నులతో ఉత్తరాది అభివృద్ధి చెందుతోందని ఆరోపించారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయ ప్రాతినిధ్యం తగ్గుతుందని, అంతర్గత వలసలు పెరిగే ప్రమాదముందని తెలిపారు. ఆర్టీఐ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ, రాజ్యాంగ సవరణ పేరిట రాజ్యాంగానికి భంగం కలిగిస్తున్నారని మండిపడ్డారు. మహిళల రిజర్వేషన్ బిల్లుతో డీలిమిటేషన్‌ను ముడిపెట్టడం అనవసరమని పేర్కొన్నారు.

హైకోర్టు న్యాయవాది శారద మాట్లాడుతూ, డీలిమిటేషన్ ఒక సంఖ్యల ఆటగా మారిందని, ప్రజల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదని విమర్శించారు. అలాగే నరేంద్ర మోదీ, అమిత్ షా నాయకత్వంలోని ప్రభుత్వంపై ప్రశ్నలు లేవనెత్తారు. పబ్లిక్ పాలసీ నిపుణుడు డా. దొంతి నర్సింహారెడ్డి మాట్లాడుతూ, సభ్యుల సంఖ్య పెరగడం వల్ల ఖజానాపై భారం తప్ప ప్రయోజనం లేదన్నారు. న్యూ డెమోక్రసీ నాయకుడు గోవర్ధన్, ఆర్పీఐ నాయకుడు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ తదితరులు మాట్లాడుతూ, డీలిమిటేషన్ వల్ల దక్షిణాది ప్రజలు రెండో శ్రేణి పౌరులుగా మారే ప్రమాదముందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నేతలు, డీలిమిటేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేయాలని నిర్ణయించారు.

# శ్రీగాథలో ఇంటింటికీ వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**బలగం టీవీ, గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం శ్రీగాథ గ్రామానికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు గురువారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ ఈ సహాయానికి సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇప్ప టికే ఉచిత బస్సు, ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తోందని, త్వరలోనే లక్ష మందికి కొత్త పింఛన్లు, అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని అన్నారు . ఆరోగ్యశ్రీ పరిమితిని ?10 లక్షలకు పెంచిన విషయాన్ని ప్రజలు గమనించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బందేల రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేముల శ్రీనివాస్ గౌడ్, తొండ్ల దేవేంద్ర, సుద్దాల రాజమణి మల్లేశం మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారీ శక్తి వందన్ బిల్లు చారిత్రాత్మకం

- **ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**బలగం టీవీ, అమరావతి**



ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తీసుకువచ్చిన 'నారీ శక్తి వందన్ అధినియం' సవరణ బిల్లు చారిత్రాత్మక ముందడుగని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా పాలనలో వారికి సముచిత స్థానం లభిస్తుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా సాధికారతకు జనసేన పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన, 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు రిజర్వేషన్లపై తమ నిబద్ధతను మరోసారి గుర్తుచేశారు. సమాన అవకాశాలు, సరైన ప్రాతినిధ్యం కల్పించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.

"మహిళలు సమాజానికి పునాది. కుటుంబాల నిర్మాణం నుంచి దేశ అభివృద్ధి వరకు వారి పాత్ర అమూల్యం. మహిళ ఎదిగితే దేశం ఎదుగుతుంది. ఇది కొత్త హక్కులు ఇవ్వడం కాదు, వారికి చెందాల్సిన హక్కులను తిరిగి ఇవ్వడం" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న భారత మహిళల విజయాలను ఆయన కొనియాడారు. ప్రపంచ చెస్ రంగంలో రాణిస్తున్న ఆర్. వైశాలి విజయాన్ని ప్రస్తావించారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఇస్రో శాస్త్రవేత్త రీతూ కరిధాల్, ఒలింపిక్స్ క్రీడాకారిణులు పీ.వి. సింధు, మీరాబాయి చాను, నిఖత్ జరీన్ వంటి వారు దేశానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు.

అలాగే రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన దాక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయలక్ష్మీ పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ సేవలను గుర్తు చేసుకున్నారు. "ప్రతిభకు అవకాశం లభిస్తే మహిళలు నాయకత్వం వహించి దేశానికి స్ఫూర్తిగా నిలుస్తారు" అని పవన్ కల్యాణ్ అన్నారు.




# తెలంగాణ ఏర్పాటును దేశ విభజనతో పోల్చడం దుర్మార్గం

- **ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**బలగం టీవి, హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో ప్రజలు అహింసా మార్గంలో ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న విషయం ప్రపంచానికి తెలిసిందేనని ఆయన పేర్కొన్నారు. ఈ వాస్తవాన్ని పక్కన పెట్టి తెలంగాణ ఏర్పాటును దేశ విభజనతో పోల్చడం పూర్తిగా అనుచితమని, దుర్మార్గమైన వ్యాఖ్యలని మండిపడ్డారు. దేశ అత్యున్నత చట్టసభలో కనీస అవగాహన లేకుండా మాట్లాడటం తెలంగాణ ప్రజలను అవమానించడమేనని విమర్శించారు. వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు.




# తేజస్వీ సూర్య వ్యాఖ్యలు అవివేకం

- **మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**బలగం టీవి, హైదరాబాద్**

పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై చేసిన వ్యాఖ్యలు అవివేకమని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్–భారత్ విభజనతో పోల్చడం దుర్మార్గమని విమర్శించారు.

భారత రాజ్యాంగానికి లోబడి, దేశ అత్యున్నత పార్లమెంట్ ఆమోదంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ఇది అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితమని పేర్కొన్నారు. దశాబ్దాల పాటు సాగిన ఉద్యమం ఫలితంగా తెలంగాణ సాకారమైందన్నారు. మిడిమిడి జ్ఞానం, అవగాహన లోపంతో బీజేపీ ఎంపీలు తెలంగాణపై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగానే తెలంగాణ ఏర్పాటు ప్రక్రియపై బీజేపీ దాడి చేస్తోందని అన్నారు. తెలంగాణ ప్రజల ఓట్లతో ఎన్నికైన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ఖండించాలని డిమాండ్ చేశారు. అలాగే పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీతో పాటు పార్టీ కూడా క్షమాపణ చెప్పాలని నిరంజన్ రెడ్డి కోరారు.




# స్వల్ప నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**బలగం టీవి, ముంబై**

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. రోజంతా లాభాల్లో కొనసాగినప్పటికీ, చివరి గంటల్లో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు గరిష్ఠ స్థాయిల నుంచి కిందకు జారాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 122.56 పాయింట్లు పడిపోయి 77,988.68 వద్ద నిలిచింది. అలాగే నిఫ్టీ 34.55 పాయింట్లు తగ్గి 24,196.75 వద్ద ముగిసింది.

బ్యాంకింగ్, ఆటో రంగాల షేర్లలో జరిగిన అమ్మకాలు మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపించాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఓఎన్‌జీసీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ షేర్లు నష్టపోయాయి. అమెరికా––ఇరాన్ చర్చలపై నెలకొన్న అనిశ్చితి కారణంగా ఇన్వెస్టర్లు జాగ్రత్తగా వ్యవహరించడం కూడా మార్కెట్లపై ప్రభావం చూపింది. ప్రధాన సూచీలు తగ్గినప్పటికీ, బ్రాడర్ మార్కెట్లు మాత్రం బలంగా నిలిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.63 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.83 శాతం లాభపడ్డాయి.

రంగాలవారీగా చూస్తే, మెటల్, ఐటీ రంగాలు లాభపడగా, ప్రైవేట్ బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాలు నష్టాలను చవిచూశాయి. టెక్నికల్‌గా, నిఫ్టీ 24,300 స్థాయిని దాటలేకపోయిందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ స్థాయిని అధిగమిస్తేనే మార్కెట్‌లో ర్యాలీ కొనసాగుతుందని, లేకపోతే సూచీ 24,000 స్థాయికి పడిపోయే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా, నాలుగు రోజుల బలహీనత తర్వాత భారత రూపాయి పుంజుకుంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు కొనుగోళ్లు పెంచడంతో రూపాయి బలపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 92.80 నుంచి 93.50 మధ్య కదలాడవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కాండిడేట్స్ టైటిల్ గెలిచిన వైశాలి..



● ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు అర్హత

**బలగం టీవీ, ముంబై**

భారత యువ చెస్ క్రీడాకారిణి వైశాలి రమేష్ బాబు సరికొత్త చరిత్ర సృష్టించింది. మహిళల కాండిడేట్స్ టోర్నమెంట్ 2026లో విజేతగా నిలిచి ప్రపంచ చెస్ ఛాంపియన్ టైటిల్ కోసం జూ వెన్‌జున్‌తో తలపడే అవకాశాన్ని దక్కించుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన టోర్నీలో చివరి రౌండ్‌లో కటెరినా లగ్నోపై అద్భుత విజయం సాధించిన వైశాలి, మొత్తం 14 రౌండ్లలో 8.5 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. దీంతో ప్లే-ఆఫ్స్ అవసరం లేకుండానే ఆమెను విజేతగా ప్రకటించారు.

టోర్నీ ప్రారంభంలో తక్కువ రేటింగ్‌తో బరిలోకి దిగిన వైశాలి అసాధారణ ప్రతిభతో అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ విజయంతో ఆమె రేటింగ్ 26 పాయింట్లు పెరిగింది. మరోవైపు బిబిసారా అసౌబాయేవా రెండో స్థానంలో నిలవగా, అలెగ్జాండ్రా గోర్యాచ్కినా తదితరులు మూడో స్థానంలో నిలిచారు.

భారత చదరంగ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ వైశాలి విజయాన్ని ప్రశంసిస్తూ, ఆమె పట్టుదల, సన్నద్ధతను కొనియాడారు. చెన్నైకు చెందిన వైశాలి, వెస్ట్‌బ్రిడ్జ్ ఆనంద్ చెస్ అకాడమీలో శిక్షణ పొందింది. ఇప్పటికే పలు అంతర్జాతీయ టైటిళు సాధించిన ఆమె, ఇప్పుడు ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌షిప్‌పై కన్నేసింది.

# యువ క్రికెటర్లకు ఎంసీఏ గుడ్ న్యూస్..

● కాంట్రాక్ట్ వ్యవస్థ ప్రారంభం

**బలగం టీవీ, ముంబై**

ప్రతిభావంతులైన దేశవాళీ క్రికెటర్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ముంబై క్రికెట్ సంఘం (ఎంసీఏ) తొలిసారిగా కాంట్రాక్ట్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న అన్‌క్యాప్డ్ ఆటగాళ్లకు అండగా నిలవడం, వారిని మరింత ప్రోత్సహించడం ఈ నిర్ణయానికి ముఖ్య ఉద్దేశమని ఎంసీఏ వెల్లడించింది. పురుషులతో పాటు మహిళా క్రికెటర్లకూ ఈ కాంట్రాక్ట్ విధానం వర్తింపజేస్తామని తెలిపింది.


ఈ వ్యవస్థలో భాగంగా ఆటగాళ్లను మూడు గ్రేడ్‌లుగా విభజిస్తారు:

గ్రేడ్ ఏ: సంవత్సరానికి రూ.12--20 లక్షలు

గ్రేడ్ బీ: సంవత్సరానికి రూ.8--12 లక్షలు

గ్రేడ్ సీ: సంవత్సరానికి రూ.8 లక్షలు

ప్రదర్శన, ఫిట్‌నెస్, సెలెక్షన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కాంట్రాక్ట్‌లు ఇవ్వబడతాయని ఎంసీఏ పేర్కొంది. కాంట్రాక్ట్‌కు అదనంగా మ్యాచ్ ఫీజులు, అలవెన్స్‌లు, ప్రదర్శన ఆధారిత ప్రోత్సాహకాలు కొనసాగుతాయని స్పష్టం చేసింది.ల్ల భారత క్రికెట్ నియంత్రణ మండలి తరహాలోనే ఈ విధానం అమలు చేయనున్నట్లు తెలిపింది.



ఎంసీఏ అధ్యక్షుడు అజింక్యా నాయక్ మాట్లాడుతూ, "ముంబై క్రికెట్‌లో ఇది కొత్త అధ్యాయానికి నాంది. ఆటగాళ్లకు ఆర్థిక భరోసా కల్పించి, వారి నైపుణ్యాలను మెరుగుపరచడంలో ఈ వ్యవస్థ కీలకంగా మారుతుంది" అని తెలిపారు. 2026--27 సీజన్ నుంచే ఈ కాంట్రాక్ట్ వ్యవస్థ అమలులోకి రానుందని ఆయన వెల్లడించారు.

# ఎస్ఆర్‌హెచ్‌కు షాక్.. గాయం కారణంగా ఐపీఎల్ నుంచి డేవిడ్ పేన్ ఔట్



**బలగం టీవీ, హైదరాబాద్**

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గట్టి దెబ్బ తగిలింది. ఇంగ్లాండ్ పేసర్ డేవిడ్ పేన్ కాలి మడమ గాయం కారణంగా టోర్నీ మిగతా మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఈ విషయాన్ని జట్టు అధికారికంగా ప్రకటిస్తూ, పేన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. ఈ సీజన్‌లో రెండు మ్యాచ్‌లు ఆడిన పేన్ రెండు వికెట్లు మాత్రమే సాధించాడు. అతని బెస్ట్ ప్రదర్శన 2/35గా నమోదైంది. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ గాయంతో దూరమవడంతో, అతని స్థానంలోనే పేన్ జట్టులోకి వచ్చాడు. పేన్ ఇంగ్లాండ్ తరఫున ఒక వన్డే ఆడగా, టీ20ల్లో 235 మ్యాచ్‌లలో 306 వికెట్లు సాధించిన అనుభవం కలిగి ఉన్నాడు. అతనిని రూ.1.5 కోట్లకు జట్టు ఎంపిక చేసింది. ఇదిలా ఉండగా, ఎడ్వర్డ్స్ గత బిగ్ బాష్ లీగ్‌లో 13 మ్యాచ్‌లలో 19 వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. బ్యాటింగ్‌లో కూడా 133 పరుగులు సాధించాడు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ రెండు విజయాలు, మూడు ఓటములతో నాలుగు పాయింట్లతో కొనసాగుతోంది. జట్టు తదుపరి మ్యాచ్‌ను ఏప్రిల్ 18న చెన్నై సూపర్ కింగ్స్తో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఆడనుంది.

# వైభవ్ సూర్యవంశీపై ఫించ్ సూచనలు..

● త్వరపడొద్దని హెచ్చరిక

**బలగం టీవీ, ముంబై**

భారత క్రికెట్‌లో సంచలనం సృష్టిస్తున్న 15 ఏళ్ల యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీపై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్ 2026లో దూకుడైన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్న ఈ యువ ఆటగాడిని టీమిండియాలోకి వెంటనే తీసుకోవడంలో తొందరపడకూడదని సూచించాడు.

"వైభవ్ అద్భుతమైన ప్రతిభ కలిగిన సూపర్ స్టార్. కానీ అతడిని ప్రశాంతంగా ఆడనివ్వాలి. ఇప్పుడే అంతర్జాతీయ ఒత్తిడి మోపకుండా, ఆటను నేర్చుకునేందుకు సమయం ఇవ్వాలి" అని ఫించ్ పేర్కొన్నాడు. ఒకవేళ వైభవ్ జట్టులోకి వస్తే, 16 ఏళ్ల వయసులో అరంగేట్రం చేసిన సచిన్ టెండూల్కర్ రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. టీమిండియాలో ఎంపిక విషయంలో ఫించ్ మరింత స్పష్టత ఇస్తూ, ప్రస్తుతం ఉన్న సీనియర్ ఆటగాళ్లను గౌరవించాలని సూచించాడు. వైభవ్‌ను నేరుగా తుది జట్టులోకి కాకుండా, ముందుగా స్క్వాడ్‌లో భాగంగా ఉంచి వాతావరణానికి అలవాటు చేయాలని అభిప్రాయపడ్డాడు. అవసరమైతే గాయాలు లేదా ఫామ్ సమస్యల సమయంలో అవకాశమివ్వాలని సూచించాడు.

ఇదిలా ఉండగా, త్వరలో జరిగే ఐర్లాండ్ పర్యటన కోసం ఎంపిక చేయనున్న టీ20 జట్టులో వైభవ్ పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. 35 మంది ప్రాబబుల్స్ జాబితాలో అతని పేరు ప్రముఖంగా





వినిపిస్తోంది. ఒకవేళ ఐర్లాండ్ సిరీస్‌లో అవకాశం రాకపోయినా, జింబాబ్వే పర్యటన లేదా ఆసియా క్రీడల ద్వారా అతడిని అంతర్జాతీయ క్రికెట్‌లోకి తీసుకురావాలని బీసీసీఐ యోచిస్తోంది.



## మోనాలిసా కేసులో ట్విస్ట్..

**రక్షణ కోరుతూ సీఎంకు లేఖ**

**బలగం టీవీ, తిరువనంతపరం**


'కుంభమేళా వైరల్ స్టార్'గా గుర్తింపు పొందిన మోనాలిసా భోస్లే వివాదంలో కొత్త మలుపు చోటుచేసుకుంది. తనను మధ్యప్రదేశ్ పోలీసులు బలవంతంగా స్వస్థలానికి తీసుకెళ్లే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తూ, రక్షణ కల్పించాలని ఆమె పినరయి విజయన్కు లేఖ రాసింది. తాను 18 ఏళు నిండిన మేజర్‌నని మోనాలిసా స్పష్టం చేసింది. ఇదే సమయంలో ఆమె భర్త ఫర్మాన్ ఖాన్తో కలిసి నమోదైన పోక్సో కేసులో వాంగ్మూలాలు నమోదు చేసేందుకు మధ్యప్రదేశ్ పోలీసు బృందం కొచ్చికి చేరుకుంది. మార్చి 11న తిరువనంతపురం సమీపంలోని ఆలయంలో జరిగిన వీరి వివాహం సమయంలో మోనాలిసా మైనర్ అని జాతీయ గిరిజన కమిషన్ ప్రాథమిక విచారణలో తేలడంతో కేసు నమోదైంది. అయితే కేరళ హైకోర్టు ఫర్మాన్ ఖాన్ అరెస్టుపై మే 20 వరకు స్టే మంజూరు చేసింది. ఈ వ్యవహారం కేరళ రాజకీయాల్లో వివాదానికి దారితీసింది. రాష్ట్ర బీజేపీ నేతలు అధికార సీపీఎంపై తీవ్ర ఆరోపణలు చేయగా, వాటిని సీపీఎం ఖండించింది. మరోవైపు, మోనాలిసా తల్లి లతా భోస్లే తన కుమార్తె 2009 డిసెంబర్‌లో జన్మించిందని, వివాహ సమయంలో మైనర్ అని పేర్కొంటోంది. నకిలీ జనన ధృవీకరణ పత్రంతో వివాహం జరిగిందని ఆరోపించింది. మధ్యప్రదేశ్ ఆసుపత్రి రికార్డులు కూడా ఆమె వయస్సు 16 ఏళ్లు అని సూచిస్తున్నాయి. ప్రస్తుతం ఈ కేసును గిరిజన కమిషన్ తీవ్రంగా విచారిస్తోంది. కేరళ, మధ్యప్రదేశ్ రాష్ట్రాల సీనియర్ పోలీస్ అధికారులను ఢిల్లీకి పిలిపించింది. ఒకవైపు తాను మేజర్‌నని మోనాలిసా చెబుతుండగా, కుటుంబం మరియు అధికారులు మాత్రం మైనర్ అని వాదించడం వల్ల ఈ కేసు చట్టపరంగా, రాజకీయంగా మరింత సంక్లిష్టంగా మారింది.




## రూ.30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏడీఈ

**బలగం టీవీ, నల్గొండ**

లంచం తీసుకుంటూ విద్యుత్ శాఖ అధికారిని ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నల్గొండ జిల్లా దేవరకొండకు చెందిన ఏడీఈ సిరికొండ సైదులు రూ.30 వేల లంచం స్వీకరిస్తుండగా అరెస్ట్ అయ్యాడు. గత సంవత్సరం కంబాలపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌పై పిడుగుపడి దెబ్బతినడంతో మరమ్మతులు చేపట్టారు. ఆ పనులకు సంబంధించిన రూ.10 లక్షల బిల్లుల క్లియరెన్స్ కోసం బాధితుడు అధికారిని సంప్రదించగా, సైదులు లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. పక్కా ప్రణాళికతో ఏర్పాటు చేసిన ఉచ్చులో, బాధితుడి నుంచి రూ.30 వేల లంచం తీసుకుంటుండగా సైదులను అధికారులు పట్టుకున్నారు. ఆయనపై కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచినట్లు అధికారులు తెలిపారు.





## కాంబ్లీకి అండగా సచిన్..

● వాట్సాప్ గ్రూప్ ద్వారా సాయం

**బలగం టీవీ, ముంబై**

భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్న నేపథ్యంలో ఆయనకు అండగా నిలిచేందుకు స్నేహితుడు సచిన్ టెండూల్కర్ ముందుకొచ్చారు. కాంబ్లీ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్‌తో ఆస్పత్రిలో చేరిన ఆయన ప్రస్తుతం కోలుకుంటున్నప్పటికీ పూర్తిగా ఆరోగ్యం మెరుగుపడలేదు. వైద్యుల ప్రకారం, అతనికి పక్షవాతం వచ్చే ప్రమాదం ఉండగా, మెదడులో రక్తం గడ్డకట్టడం వల్ల స్ట్రోక్ ముప్పు ఉన్నట్లు తెలిపారు. తరచూ వైద్య పరీక్షలు, చికిత్సల కారణంగా ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో కాంబ్లీకి ఆర్థిక, మానసిక సహాయం అందించేందుకు అతని స్నేహితుడు మార్కస్ కౌటో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశాడు. ఈ గ్రూప్‌లో మాజీ క్రికెటర్లు, స్నేహితులు సభ్యులుగా ఉన్నారు. ఈ గ్రూప్‌లో భాగమైన సచిన్ టెండూల్కర్ ఇప్పటికే పలుమార్లు కాంబ్లీకి ఆర్థిక సాయం అందించిన విషయం తెలిసిందే. అలాగే గతంలో కపిల్ దేవ్, సునీల్ గవాస్కర్ వంటి ప్రముఖులు కూడా కాంబ్లీకి సహాయం చేశారు. చిన్నప్పటి నుంచి స్నేహితులైన సచిన్, కాంబ్లీలు 1988లో హ్యారిస్ షీల్డ్ టోర్నమెంట్‌లో 664 పరుగుల భాగస్వామ్యంతో సంచలనం సృష్టించారు. అనంతరం ఇద్దరూ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. కష్టకాలంలో స్నేహితుడికి అండగా నిలిచిన సచిన్ చర్యను క్రీడా వర్గాలు ప్రశంసిస్తున్నాయి.



## డీజే సాంగ్‌పై సీఎస్‌కే ఫిర్యాదు

**బలగం టీవీ, బెంగళూరు**

ఐపీఎల్ 2026 సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అద్భుత ఫామ్‌లో కొనసాగుతోంది. మొదటి ఐదు మ్యాచుల్లో నాలుగు విజయాలు సాధించిన ఆర్‌సీబీ, లక్నోపై గెలిచి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది.జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఐదు మ్యాచుల్లో 228 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ రేసులో ముందంజలో ఉన్నాడు. ఏప్రిల్ 5న చెన్నై సూపర్ కింగ్స్ పై 43 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. అయితే, ఈ మ్యాచ్ సందర్భంగా చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఒక ఘటన వివాదానికి దారితీసింది. సీఎస్‌కే బ్యాటర్లు అవుట్ అవుతున్న సమయంలో స్టేడియం డీజే 'దోశ.. ఇడ్లీ.. సాంబార్.. చట్నీ చట్నీ' అనే పాటను ప్లే చేయడం వివాదాస్పదమైంది. ఈ ఘటనపై సీఎస్‌కే యాజమాన్యం బీసీసీఐకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఆ పాట ద్వారా తమిళుల ఆహార అలవాట్లను, జట్టును కించపరిచేలా వ్యవహరించారని వారు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అలాగే సీఎస్‌కే బ్యాటర్లు అవుట్ అయిన తర్వాత డీజే చేసిన వ్యాఖ్యలు కూడా జట్టును, తమిళనాడును అవమానించేలా ఉన్నాయని ఆరోపించారు.ఇదిలా ఉండగా, చెన్నైలోని మ్యాచ్‌ల సమయంలో కూడా ఇదే పాట వినిపించిన సందర్భాలు ఉన్నాయని, అప్పుడు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదని ఆర్‌సీబీ అభిమానులు పేర్కొంటున్నారు. బెంగళూరులో మాత్రమే దీనిపై వివాదం రావడంపై వారు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.



## కొన్ని మ్యాచ్‌లకు రోహిత్ శర్మ దూరం

● ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా

**బలగం టీవీ, ముంబై**

ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌కు ముందు ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా కీలక విషయాలు వెల్లడించాడు. జట్టు సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మ తొడకండరాల గాయం కారణంగా ఇంకా కొన్ని మ్యాచ్‌లకు దూరంగా ఉండనున్నట్లు తెలిపాడు. వాంఖడే స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగింది. టాస్ సందర్భంగా మాట్లాడిన పాండ్యా, "రోహిత్ కోలుకోవడానికి కొంత సమయం పడుతుంది. అలాగే మిచెల్ సాంట్నర్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అందుకే జట్టులో మార్పులు చేయాల్సి వచ్చింది" అని చెప్పారు. ఈ మ్యాచ్‌తో యువ ఆటగాడు మయాంక్ రావత్ అరంగేట్రం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే క్వింటన్ డి కాక్ జట్టులోకి తిరిగి చేరినట్లు పేర్కొన్నారు. జట్టు ప్రదర్శనపై స్పందిస్తూ, "మేము ఇప్పటివరకు మంచి ఆటనే ప్రదర్శించాం. కానీ కీలక సమయాల్లో చేసిన తప్పిదాలు మాకు నష్టాన్ని కలిగించాయి. ముఖ్యంగా కొన్ని ఓవర్లలో అధిక పరుగులు ఇవ్వడం మా ఓటమికి కారణమైంది. ఈ మ్యాచ్‌లో ఆ తప్పిదాలను సరిదిద్దుకుంటాం" అని పాండ్యా వెల్లడించాడు.



## ఉక్రెయిన్‌పై రష్యా భారీ దాడులు..

● 16 మంది మృతి, 80 మందికి గాయాలు

**బలగం టీవీ, ముంబై**


ఉక్రెయిన్లో పౌర నివాస ప్రాంతాలపై రష్యా భారీ స్థాయిలో దాడులకు పాల్పడింది. వందలాది డ్రోన్లు, డజన్ల కొద్దీ బాలిస్టిక్ మరియు క్రూయిజ్ క్షిపణులతో జరిగిన ఈ దాడుల్లో 16 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 80 మంది గాయపడ్డారు. గత రెండు వారాల్లో ఇదే అతిపెద్ద దాడి అని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. సుమారు 700 డ్రోన్లు, పలు క్షిపణులతో పౌర ప్రాంతాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో కీవ్‌లో 12 ఏళ్ల చిన్నారితో సహా నలుగురు, ఒడిసా ప్రాంతంలో తొమ్మిది మంది, డ్నిప్రో ప్రాంతంలో ముగ్గురు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.

గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న యుద్ధంలో ఇప్పటివరకు సుమారు 15,000 మంది ఉక్రెయిన్ పౌరులు మృతి చెందినట్లు ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. రష్యా దాడులను ఎదుర్కొనేందుకు గగన రక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ ఇటీవల జర్మనీ, నార్వే, ఇటలీ దేశాలను సందర్శించిన విషయం తెలిసిందే. ఈ దేశాలు అందించిన మద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ వైమానిక దళం 700కు పైగా లక్ష్యాలను అడ్డుకున్నట్లు పేర్కొంది.

balagamtv100@gmail.com

# సందీప్ కిషన్...పవర్‌పేట

'పవర్ పేట'సినిమాపై గురువారం అధికారిక ప్రకటన వెలువడింది. సందీప్ కిషన్ హీరోగా ఈ చిత్రం తెరకెక్కనుంది. సందీప్ యాక్టింగ్ కెరీర్‌కు 16 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కొత్త సినిమా పోస్టర్‌ను టీమ్ విడుదల చేసింది. చెస్ బోర్డుపై రక్తపు మరకలు, ఎర్ర గులాబీతో డిజైన్ చేసిన పోస్టర్ సినిమాపై ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ప్రేమ, గౌరవం, రాజకీయం ప్రధానాంశాలుగా ఈ సినిమా తెరకెక్కనున్నట్లు అర్థమవుతోంది. కృష్ణచైతన్య దర్శకత్వం వహించే ఈ చిత్రానికి మణిశర్మ మ్యూజిక్ డైరెక్టర్. 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మిస్తున్నారు. హీరోయిన్, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. ఓ ప్రియా ప్రియా, చిన్నదాన నీకోసం (ఇష్క్), గుండెజారి గల్లంతయ్యిందే తదితర హిట్ పాటలను రాసిన కృష్ణ చైతన్య 'రౌడీ ఫెలో'తో దర్శకుడిగా మారిన సంగతి తెలిసిందే. తర్వాత 'ఛల్ మోహన్ రంగ', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' తెరకెక్కించారు. ఎప్పటినుంచో 'పవర్ పేట'పై చర్చ నడుస్తోంది. చైతన్య ముందుగా ఈ సినిమాని నితిన్‌తో తెరకెక్కిస్తున్నట్లు గతంలో వార్తలొచ్చాయి. కానీ, అది కార్యరూపం దాల్చలేదు. ఈ క్రమంలో విశ్వక్‌సేన్ పేరు తెర పైకి వచ్చింది. దానిపైనా స్పష్టత రాకపోవడంతో.. సందీప్ కిషన్‌తో చేయను న్నారంటూ ఇటీవల ప్రచారం జరిగింది. ఎట్టకేలకు ఇప్పుడు అనౌన్స్‌మెంట్ వచ్చింది.




## సాయి పల్లవి బాలీవుడ్

# ఎంట్రీ..ఏక్‌దిన్

స్టార్ బ్యూటీ సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న చిత్రం 'ఏక్ దిన్'. అమిర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ కథానాయ కుడిగా నటిస్తున్న ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. హీరోయిన్ (సాయి పల్లవి) ఇందులో ఒక అరుదైన వ్యాధితో బాధపడుతుంటుంది. అయితే తనను ప్రేమించిన హీరో (జునైద్) అమెతో ఒక్కరోజు అయిన ప్రేమతో గడపాలని కోరుకుంటాడు. అయితే ఆ ఒక్క రోజు వారి జీవితాలను ఎలా మార్చేసింది అనేది కథాంశం. తెలుగులో ఈ చిత్రం ఒక రోజు అనే పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా.. అమిర్ ఖాన్, మన్సూర్ ఖాన్, అపర్ణ పురోహిత్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రామ్ సంపత్ సంగీతం అందిస్తున్నాడు. సాయి పల్లవి హిందీలో నటిస్తున్న మొదటి సినిమా కావడం తో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి.






# రమేశ్‌బాబు తనయుడు తెరంగేట్రం

## జయకృష్ణ హీరోగా శ్రీనివాసమంగాపురం

మంగ లేకపోతే తిరుపతి వదిలివెళ్లే ప్రసక్తే లేదు అంటున్నాడు శ్రీను. ఎంతగానో ప్రేమించిన మంగ తనది కాదు అని తెలిసిన క్షణం శ్రీను ఏ నిర్ణయం తీసుకున్నాడో తెలియాలంటే 'శ్రీనివాస మంగాపురం' చూడాల్సిందే. సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, మహేశ్‌బాబు సోదరురుడ రమేశ్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని కథానాయకుడిగా పరిచయం అవుతున్న చిత్రమిది. రవీనా టాండన్ కుమార్తె రషా థడానీ కథానాయిక. మోహన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. అజయ్ భూపతి దర్శకుడు. అగ్ర నిర్మాత సి.అశ్వనీదత్ సమర్పణలో... చందమామ కథలు పిక్చర్స్ పతాకంపై పి.కిరణ్ నిర్మిస్తున్నారు. బుధవారం ఈ సినిమా టీజర్‌ని ప్రముఖ కథానా యకుడు మహేశ్‌బాబు సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. 'ఈ క్షణం ఇప్పటికిప్పుడు నీకేమనిపిస్తుంది... నేనస్సలు నీ ఫ్రెండ్ లిస్ట్‌లో ఉన్నానా?' అంటూ కథానాయకుడు అడగ్గా, టాప్ టెన్‌లో ఉంటావులే... అంటూ కథానాయిక ఇచ్చే సమాధానంతో టీజర్ మొదలవుతుంది. శ్రీను, మంగా అనే యువ జంట చుట్టూ అల్లుకున్న కథతో ఈ చిత్రం రూపొందుతున్నట్టు తెలుస్తోంది. 'అందమైన జంట, ఆకట్టుకునే ప్రేమకథ, హత్తుకునే భావోద్వేగాలు, అత్యున్నత నిర్మాణ విలువలతో తెరకెక్కుతోన్న చిత్రమిది. తిరుపతి నేపథ్యం సినిమాకి మరింత కొత్తదనాన్ని తీసుకొచ్చింద'ని సినీవర్గాలు చెప్పాయి. ఈ చిత్రానికి సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్, ఛాయాగ్రహణం: జయకృష్ణ, కూర్పు: మాధవ్ కుమార్ గుళ్లపాటి, ప్రొడక్షన్ డిజైన్: సాహి సురేశ్.




# స్వయంభూ నుంచి రారా ధీవర పాట ప్రోమో విడుదల







టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది చిత్రయూనిట్. ఇందులో భాగంగా ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' పాటకి సంబంధించిన ప్రోమోను విడుదల చేసింది. దీనికి సంబంధించిన ఫుల్ పాటను ఈరోజు సాయంత్రం 6.03 గంటలకు విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ వేసవిలో 'స్వయంభూ' వెండితెరపై భారీ స్థాయిలో సందడి చేయనుంది.

# కురుప్పులో త్రిషను ఒప్పించా

## దర్శకుడు ఆర్జె బాలాజీ వెల్లడి

నటుడిగా ప్రేక్షకులకు వినోదం పంచిన ఆర్జే బాలాజీ దర్శకుడిగానూ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. 'మూకుతి అమ్మన్' (అమ్మోరు తల్లి), 'వీట్ల విశేషం' తర్వాత ఆయన తెరకెక్కించిన చిత్రం 'కరుప్పు' . తెలుగు టైటిల్ 'వీరభద్రుడు' సూర్య హీరోగా నటించిన ఈ సినిమా మే 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బాలాజీ.. ఈ మూవీ హీరోయిన్, సంగీత దర్శకుడి ఎంపిక గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. నేను గతంలో త్రిషతో ఓ సినిమా చేయాలని అనుకున్నా. కానీ, అది సాధ్యపడలేదు. అందుకే 'కరుప్పు' కోసం సంప్రదించా. స్క్రిప్ట్ వినగానే ఆమెకు బాగా నచ్చడమే కాక, కథానాయిక పాత్రనూ ఇష్టపడటంతో నటించేందుకు ఆమె అంగీకరించారు. తన క్యారెక్టర్‌కు సంబంధించిన షూటింగ్ పూర్తయినా.. మాతో కలిసి సెట్‌కు వచ్చేవారు. 'ఆరు' తర్వాత 22 ఏళ్లకు మళ్లీ సూర్య- త్రిష కలిసి ఈ మూవీలో నటించారని పేర్కొన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ గురించి మాట్లాడుతూ.. 'మూకుతి అమ్మన్' విడుదలయ్యాక నేను, ఏఆర్ రెహమాన్ మీట్ అయ్యాం. ఆ సమయంలోనే మేం కలిసి వర్క్ చేయాలని అనుకున్నాం. కొన్నాళ్ల విరామం తర్వాత 'కరుప్పు' కోసం ఆయన్ను కలిశా. వ్యక్తిగత కారణాల వల్ల ఈ సినిమాకి పని చేయలేకపోయారు. 'ఈ చిత్రానికి నేను పూర్తిస్థాయిలో వర్క్ చేయగలనని అనుకోవడం లేదు. పైగా సినిమా షూటింగ్ మొదలైంది. ఇప్పుడేం చేద్దాం' అని ఆయన అంటుంటే నాకు బాధ కలిగింది. అప్పటికే ఓ పాట అత్యవసరం కావడంతో.. సాయి అభ్యంకర్‌ను తీసుకున్నా' అని తెలిపారు.

